ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక

epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 266 | గురువారం 21-05-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-

# పుట్టిన రోజు శుభాకాంక్షలు





## పాదిల వెంకట్ కిరణ్‌కు
## పుట్టినరోజు శుభాకాంక్షలు

ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నాము.



అభినందనలతో......
సామాజిక తెలంగాణ
S10TV న్యూస్ ఛానల్... కుటుంబం.



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక
APTEL/2011/39851
# సామాజిక తెలంగాణ
జాతీయ దినపత్రిక epaper.samajikatelangana.in




Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 266 | గురువారం 21-05-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-

## వేసవికాలం వడదెబ్బ నుండి రక్షించుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు

**రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓ స్వర్ణ కుమారి.**







ఎండలు విపరీతంగా ఉండడంతో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ఉండాలని అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వర్ణకుమారి అన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశాలనుసారం ఆమె బుధవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా వుంది కావున ఉదయం 10 గంటలు దాటిందంటే సూర్యుడు భగభగ మండిపోతున్నాడు. ఈ వేడి మరియు వడగాలుల నుండి రక్షించుకోకుండా ఏమాత్రం అలసత్వం వహించిన ఆసుపత్రి పాలు కావడం లేదా ప్రాణాంతకం కావచ్చు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఎండ వేడి నుండి వడగాలుల నుండి రక్షించుకొనుటకు జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు మరియు గర్భిణీ మహిళలు జాగ్రత్తగా ఉండాలి. ఎండ తీవ్రత మరియు వడగాలులు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.

కాబట్టి ప్రతి ఒక్కరు వడగాలుల నుండి ఎండ వేడిమి నుండి రక్షించుకోవడం, తగు జాగ్రత్తలు పాటిస్తూ తమను తాము రక్షించుకోవడం అత్యంత అవసరం.

**తీసుకోవలసిన జాగ్రత్తలు**

-ప్రతిరోజు క్రమం తప్పకుండా ఎక్కువ నీరు తాగాలి. రోజుకు కనీసం నాలుగు నుంచి ఐదు లీటర్ల నీరు తాగాలి

-నీరు, పళ్ళ రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి.

-లేత వర్ణము తేలికైన కాటన్ దుస్తులు ధరించాలి

-పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. శుభ్రంగా రెండు పూటలా స్నానం చేయాలి

-మితంగా భోజనం చేయాలి

-ఇంట్లో కిటికీలు తెరిచి ఉంచాలి

-ఫ్యాన్ వేసి చల్లగా ఉంచుకోవాలి

- బయట తిరిగి వచ్చిన వెంటనే కొద్దిసేపు నీడలో కూర్చోవాలి. దీంతో శరీరం చల్లబడడంతో పాటు శరీరంలోని అవయవాలు కూడా చల్లబడుతాయి. ఎండలో -రిగిన వారు కనీసం ఐదు నుంచి పది నిమిషాల పాటు నీడలో సేద తీరిన తర్వాత స్వచ్ఛమైన నీరు తాగాలి.

-బయటకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి.

-సూర్య రష్మి ఎక్కువగా ఉన్న సమయంలో బయట తిరగకపోవడం మంచిది.

-ఒకవేళ వెళ్లాల్సి వస్తే టోపీ, స్కార్ఫ్ వంటివి వాడాలి. వదులైన కాటన్ దుస్తులు ధరించాలి.

-యటకు వెళ్లినప్పుడు వెంట త్రాగునీటి వాటర్ బాటిల్ తీసుకొని వెళ్ళాలి.

-ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండ వేడిమి ఎక్కువగా ఉంటుంది కాబట్టి బయటకు వెళ్లకపోవడమే మంచిది.

-రోడ్లమీద లభించే చల్లని రంగు పానీయాలు తాగరాదు.

-మాంసాహారం తగ్గించాలి మద్యం సేవించరాదు.

-నలుపు దుస్తులు, మందంగా ఉన్న దుస్తులు ధరించరాదు.

**వడదెబ్బ కు గురి అయిన వ్యక్తికి చేయాల్సిన ప్రథమ చికిత్స**

1. వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ గల ప్రదేశానికి చేర్చాలి.
2. చల్లని నీటిలో ముంచిన తడి గుడ్డతో శరీరం తుడవాలి. శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చేవరకు తుడుస్తూ ఉండాలి.
3. ఫ్యాను గాలి లేదా చల్లని గాలి తగిలేలా ఉంచాలి
4. ఉప్పు కలిపిన మజ్జిగ కానీ లేదా ఓరల్ రీహైడ్రేషన్ ద్రావణం కానీ త్రాగించాలి.
5. వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్న రోగికి నీరు త్రాగించకూడదు.
6. వీలైనంత త్వరగా దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి తరలించాలి.

## ఇన్వెస్ట్ తెలంగాణ

### పెట్టుబడుల ఆకర్షణ కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు

- ఎస్కార్ట్ ఆఫీసర్‌గా గ్రూప్-1 అధికారి
- తమిళనాడు, గుజరాత్ పారిశ్రామిక విధానాల అధ్యయనం
- బుల్లెట్ ట్రైన్ కోసం భూసేకరణ
- డేటా సిటీ కోసం 1,500 ఎకరాలు
- ప్రజా ప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్ట్ లకు 500 ఎకరాలు
- భారత్ ఫ్యూచర్ సిటీలో భూ కేటాయింపులు, పరిశ్రమల ఏర్పాటుపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

హైదరాబాద్ సామాజిక తెలంగాణ న్యూస్/ మే 20
రాష్ట్రంలోకి పెట్టుబడులను ఆకర్షించేందుకు 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలని సీఎం ఏ రేవంత్‌రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. దీని కోసం ప్రత్యేక వెబ్‌సైట్, లోగోను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని చెప్పారు. ఇన్వెస్ట్ తెలంగాణ ప్రత్యేక కార్యాలయాన్ని భారత్ ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేసి, దానికి గ్రూప్-1 అధికారిని ఎస్కార్ట్ ఆఫీసర్‌గా నియమించాలని సూచించారు. తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల్లోని పారిశ్రామిక విధానాన్ని అధ్యయనం చేసి, తెలంగాణ పాలసీని అంతకంటే మెరుగ్గా, ఆకర్షణీయంగా రూపొందించాలని చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీలో భూ కేటాయింపులు,

-మిగతా 2 లో





## సూర్యాస్త్ర ప్రయోగం సక్సెస్



- భారత రక్షణ వ్యవస్థకు 'నిబే' అస్త్రం!
- స్వదేశీ పరిజ్ఞానంతో లాంగ్ రేంజ్ రాకెట్ సిస్టమ్ రూపకల్పన
- 150 కి.మీ, 300 కి.మీ వెర్షన్లలో అద్భుత కచ్చితత్వం
- ఆర్మీ కొనుగోళ్లకు కేంద్రం సిద్ధం.. విదేశీ దిగుమతులకు బ్రేక్

న్యూఢిల్లీ: సామాజిక తెలంగాణ న్యూస్/ మే 20
దేశీయ రక్షణ రంగంలో సరికొత్త మైలురాయి నమోదైంది. 'నిబే లిమిటెడ్' అనే ప్రైవేట్ సంస్థ పూర్తి స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన 'సూర్యాస్త్ర' లాంగ్ రేంజ్ గైడెడ్ రాకెట్ సిస్టమ్‌ను ఒడిశాలోని చాందీపూర్ నుంచి విజయవంతంగా పరీక్షించారు.

-మిగతా 2 లో

## ఇటుక బట్టిలపై మెరుపు దాడులు నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

- స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం.
- కార్మికుల దీనస్థితిని చూసి చలించిన జిల్లా న్యాయమూర్తి.



నిజామాబాద్/ఆర్మూర్/సామాజిక తెలంగాణ న్యూస్/మే 20
లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు ఆర్మూర్,ఆలూరు మండలాలలోని దేగం,మగ్గిడి గ్రామాలలోని ఇటుక బట్టీలలో పనిచేసే కార్మికులను బంధించి బలవంతంగా పనులు చేయిస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరత లక్ష్మి,ఆర్మూర్ సీనియర్ న్యాయమూర్తి పి.శ్రీదేవి లేబర్, రెవిన్యూ,పోలీస్ యంత్రాంగం ఆకస్మిక తనిఖీలు చేసి ఇటుక బట్టి కార్మికులకు విముక్తి కల్పించారు.

గ్రామాలలో పనిచేస్తున్న ఇటుక బట్టి కార్మికుల దినస్థితిని చూసి జిల్లా న్యాయమూర్తి చలించి కన్నీరు పెట్టుకున్నారు.కార్మికులను ఒక్కొక్కరిగా పిలిచించి వారి సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు.రోజువారీగా పనిచేయని కార్మికులను రూమ్ లో బంధించి మహిళలను చితక భాదారని న్యాయమూర్తి దృష్టికి కార్మికులు తీసుకోవచ్చారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరత లక్ష్మి మాట్లాడుతూ

తెల్లవారుజామున ఉదయం 3 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు కార్మికులకు పనిచేయిస్తూ ఇబ్బంది గురి చేస్తున్నట్లు ఫిర్యాదులో ఉందని చెప్పారు.ఇటుక బట్టే కార్మికులకు కనీస వసతులు కల్పించకపోవడం,కనీస వేతనాలు చెల్లించకపోవడం,కార్మికులను శారీరకంగా ఇబ్బందులకు గురి చేయడం,లేబర్ చట్టాలను పాటించకపోవడం కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు.ఇటుక బట్టి క్యాంపు నుండి పారిపోయిన వ్యక్తి హైదరాబాదు లీగల్ సర్వీస్ అథారిటీలో సంప్రదించారన్నారు.లేబర్ రికార్డ్స్ మైంటైన్ చేయకపోవడం, కనీస వసతులు కల్పించకపోవడం పని చేయించడం స్పష్టంగా కనబడిందని చెప్పారు.1000 మంది పైగా ఇటుక బట్టి కార్మికులను రిస్క్యూ చేసి షెల్టర్ కల్పించి రెవెన్యూ డిపార్ట్మెంట్ తో మాట్లాడి , సదుపాయలతో పాటు వారికి రావాల్సిన నష్టపరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇటుకబట్టి కార్మికులను వారి సొంత గ్రామాలకు తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. లేబర్ చట్టాలకు విరుద్ధంగా నడుపుతున్న ఇటుక బట్టి యజమానులపై చట్టరిచ్ఛ చర్యలు తీసుకొని సీజ్ చేయవలసిందిగా ఎమ్మార్వో,సంబంధిత అధికారులకు ఆదేశించారు.

## రూ.30 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన మహిళా ఎస్ఐ

సికింద్రాబాద్ /సామాజిక తెలంగాణ న్యూస్/ మే 20
సికింద్రాబాద్ బోయినపల్లి పోలీస్ స్టేషన్లో ప్రేమ వివాహం చేసుకుని, తన తల్లిదండ్రులు ఒప్పుకోవడంలేదని సహాయం కోసం పోలీసులను ఆశ్రయించిన అభిషేక్ అనే యువకుడు తల్లిదండ్రులతో మాట్లాడుకోవాలని పోలీస్ స్టేషన్‌కు రావాలని పిలిచి డబ్బులు అడిగిన మహిళా ఎస్ఐ నందిత డబ్బులు ఇచ్చేందుకు అభిషేక్ నిరాకరించడంతో, తండ్రిని కొట్టాడని అభిషేక్‌పై కేసు నమోదు చేసి జైలుకు పంపించిన ఎస్ఐ జైలు నుండి బెయిల్ మీద విడుదలయ్యాక ప్రతీ సోమవారం సంతకం చేసేందుకు స్టేషన్‌కు వస్తున్న అభిషేక్‌ను రూ.10 వేలు డిమాండ్ చేసిన రైటర్ విజయ్,రూ.30 వేలు డిమాండ్ చేసిన ఎస్ఐ నందిత అధికారులు డబ్బులు అడుగుతుండడంతో విసిగిపోయి ఏసీబీ అధికారులకు



ఫిర్యాదు చేసిన అభిషేక్ స్కూటీ తాళం ఇచ్చి డిక్కీలో డబ్బులు పెట్టమని బాధితుడికి చెప్పిన నందిత బాధితుడి ఫిర్యాదు మేరకు స్కూటీలో డబ్బులు పెట్టగానే, ఎస్ఐ నందితను, రైటర్ విజయ్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు

## ఆసిఫాబాద్ లో ఇందిరమ్మ పండుగకు రాష్ట్ర ముఖ్యమంత్రి రాక

- రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తుంది
- రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ఆసిఫాబాద్ సామాజిక తెలంగాణ న్యూస్/ మే 20
కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో జూన్ 2వ తేదీన జరగనున్న ఇందిరమ్మ పండుగలు రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్న ప్రాంతాలను బుధవారం రాష్ట్ర అబ్కారీ -మద్య నిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా కలెక్టర్ కె.హరిత, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, అధికారులతో కలిసి సందర్శించి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం,

-మిగతా 2 లో

## నేటి నుంచి సరస్వతీ పుష్కరాలు



- సరస్వతీ అంత్య పుష్కరాలకు ఘనంగా ఏర్పాట్లు..
- 30 నుంచి 40 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా
- ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు
- భక్తులకు సీఎం శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ సామాజిక తెలంగాణ న్యూస్/ మే 20
సరస్వతీ అంత్య పుష్కరాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మే 21వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు కాళేశ్వరం వద్ద జరిగే సరస్వతీ అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసిందని తెలిపారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు తరలి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. భక్తుల రాకపోకలకు ఆటంకం లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చేయాలని చెప్పారు.

-మిగతా 2 లో

# బంగ్లాదేశ్‌లో భారతీయ దౌత్యవేత్త అనుమానాస్పద మృతి..

గుండె పోటే కారణమా..?




**న్యూఢిల్లీ సామాజిక తెలంగాణ న్యూస్/ మే 20**
బంగ్లాదేశ్‌లో భారత దౌత్యవేత్త అనుమానాస్పదంగా మరణించాడు. మంగళవారం అతడి మృతదేహాన్ని దౌత్య కార్యాలయ ప్రాంగణంలో గుర్తించారు. ఈ ఘటన బంగ్లాదేశ్, చట్టోగ్రామ్‌లో జరిగింది. మృతుడిని నరేన్ ధర్‌గా గుర్తించారు. స్థానిక అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఛట్టోగ్రామమ్‌లో నరేన్ ధర్ అనే అధికారిక భారత దౌత్య కార్యాలయంలో అసిస్టెంట్ ప్రోటోకాల్ ఆఫీసర్‌గా పని చేస్తున్నాడు.మంగళవారం ఉదయం అతడి మృతదేహాన్ని ఓల్డ్ వీసా సెంటర్ బిల్డింగ్ పరిధిలో గుర్తించారు. సెకండ్ ఫ్లోర్‌లోన బాత్‌రూమ్ డోర్ వద్ద నరేన్ మృతదేహం పడి ఉంది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. దౌత్య అధికారి కాబట్టి, అదనపు ప్రోటోకాల్ పాటిస్తూ అతడి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు బంగ్లాదేశ్ పోలీసు అధికారులు తెలిపారు. నరేన్ మృతదేహాన్ని ఛట్టోగ్రామ్ మెడికల్ కాలేజ్ ఆస్పత్రికి పోస్టుమార్టం కోసం పంపించినట్లు సిటీ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ అమినూర్ రషీద్ తెలిపారు. అతడి మృతికి గల కారణాలు తెలియలేదన్నారు. కార్డియాక్ అరెస్ట్ కారణంగానే నరేన్ మరణించి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. పోస్టుమార్టం రిపోర్ట్ వచ్చిన తర్వాతే అతడి మృతికి గల అసలు కారణాలు తెలుస్తాయని రషీద్ తెలిపారు. అలాగే, ఆయన మృతి ఘటనలో అనుమానాస్పదంగా ఏమీ అనిపించలేదని పోలీసులు చెప్పారు. అయినప్పటికీ అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతామన్నారు. నరేన్.. ఇండియాలోని చండీగఢ్‌కు చెందినట్లుగా తెలుస్తోంది. ఈ అంశం గురించి ఢాకాలోని భారత రాయబార కార్యాలయం నుంచి ప్రకటన రావాల్సి ఉంది.

# మోదీపై నార్వే పత్రిక అభ్యంతరకర కార్టూన్



**న్యూఢిల్లీ సామాజిక తెలంగాణ న్యూస్/ మే 20**
ప్రధాని మోదీని పాములవాడిగా చిత్రీకరిస్తూ నార్వే వార్తాపత్రికలో ప్రచురించిన ఒక కార్టూన్ తీవ్ర వివాదానికి దారితీసింది. సామాజిక మాధ్యమంలో విస్తృతంగా ప్రచారం కావడంతో ఈ చర్యను పలువురు నెటిజన్లు నిరసిస్తూ తీవ్రంగా తప్పుబట్టారు.నార్వేలోని ప్రముఖ దినపత్రిక ఆఫ్టన్‌పోస్ట్‌లో ప్రచురితమైన ఈ కార్టూన్‌లో మోదీని ఒక పాములు పట్టేవాడిగా చిత్రించారు. ఇందులో మోదీ నాదస్వరం ఊదుతుండగా, పెట్రోల్ బంక్‌లోని ఇంధన పైపు పాములా ఆడుతున్నట్టు చిత్రీకరించారు. ఈ కార్టూన్‌కు 'ఒక తెలివైన, కాస్త చికాకు కలిగించే వ్యక్తి' అని శీర్షిక పెట్టారు.

# పేలవంగానే కీలక రంగాల ఉత్పత్తి



**న్యూఢిల్లీ సామాజిక తెలంగాణ న్యూస్/ మే 20**
దేశంలోని ఎనిమిది కీలక మౌలిక వసతుల రంగాల వృద్ధి అంతంత మాత్రంగానే నమోదయ్యింది. బుధవారం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. 2026 ఏప్రిల్ నెలలో కీలక రంగాల ఉత్పత్తి 1.7 శాతం వృద్ధికి పరిమితమయ్యాయి. మొత్తం పారిశ్రామిక ఉత్పత్తి సూచీలో 40.27 శాతం వాటా కలిగిన ఈ రంగాలు మార్చి నెలలో 1.2 శాతంగా నమోదయ్యింది. ఈ ఎనిమిది రంగాలలో ఏప్రిల్ నెలలో సిమెంట్ ఉత్పత్తి అత్యధికంగా 9.4 శాతం వృద్ధిని సాధించగా, స్టీల్ ఉత్పత్తి 6.2 శాతం, విద్యుత్ ఉత్పత్తి 4.1 శాతం వృద్ధిని నమోదు చేశాయి. అయితే, ఇంధన, కమోడిటీ రంగాలలోని బలహీనత వల్ల మిగిలిన ఐదు రంగాలు క్షీణతను చవిచూశాయి. ముఖ్యంగా బొగ్గు ఉత్పత్తి 8.7 శాతం, ఎరువులు 8.6 శాతం, సహజ వాయువు 4.3 శాతం, ముడి చమురు 3.9 శాతం, పెట్రోలియం రిఫైనరీ ఉత్పత్తులు 0.5 శాతం చొప్పున పడిపోయాం

# సూర్యాస్త్ర ప్రయోగం సక్సెస్

మొదటి తరువాయి

లక్ష్యానికి గురిచూసి..
ఈ ప్రయోగంలో రెండు వెర్షన్లను పరీక్షించగా అత్యుత్తమ ఫలితాలు వచ్చాయి. 150 కిలోమీటర్ల రేంజ్ రాకెట్ నిర్దేశిత లక్ష్యానికి 1.5 మీటర్ల దూరంలో, 300 కిలోమీటర్ల రేంజ్ రాకెట్ లక్ష్యానికి కేవలం 2 మీటర్ల దూరంలో తాకి అద్భుత కచ్చితత్వాన్ని నమోదు చేశాయి. ఈ అమోఘమైన సామర్థ్యంతో ఈ రాకెట్ వ్యవస్థలను భారత సైన్యం కోసం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.

శత్రు స్థావరాలే టార్గెట్
సాంప్రదాయ ఫిరంగి గుండ్లలా కాకుండా అత్యాధునిక సాంకేతికతతో పనిచేసే ఈ గైడెడ్ రాకెట్లు శత్రువుల కమాండ్ సెంటర్లు, రాడార్ సైట్లు, రవాణా సదుపాయాలను ధ్వంసం చేయడానికి ఉపయోగపడతాయి. 150 కి.మీ రాకెట్‌ను ఆర్మీ నేరుగా యుద్ధరంగంలో మోహరించవచ్చు. మరింత శక్తివంతమైన 300 కి.మీ రాకెట్ శత్రు భూభాగంలోని లోతట్టు వ్యూహాత్మక స్థావరాలను తుత్తునియలు చేయగలదు.

ఆర్థిక వ్యవస్థకూ ఊతం
దేశీయ ప్రైవేట్ సంస్థలు రాకెట్లు, డ్రోన్ల తయారీలోకి రావడం వల్ల రక్షణ రంగంలో విదేశీ దిగుమతుల భారం తగ్గుతుంది. ఇది సైన్యాన్ని స్వయంసమృద్ధం చేయడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఎంతగానో దోహదపడనుంది.

# ఇన్వెస్ట్ తెలంగాణ

మొదటి తరువాయి


పరిశ్రమల ఏర్పాటుపై బుధవారం నాడిక్కడి మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలోని బోధి పెవిలియన్‌లో సమీక్ష? సమావేశం నిర్వహించారు. పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి , తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) వైస్ చైర్మెన్ శశాంక్, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ జూన్ లో ఫ్యూచర్ సిటీ ఇండస్ట్రియల్ పార్క్ లో పరిశ్రమల ఏర్పాటు కు శంకుస్థాపన జరిగేలా చూడాలని చెప్పారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమలు నిర్మాణం మొదలు పెట్టేలా నిబంధన విధించాలని సూచించారు. నెట్ జీరో సిటీ తరహా లోనే డిజైన్లు ఉండాలనీ, అంతర్జాతీయ స్థాయిలో మౌలిక వసతుల కల్పన ఉండాలని చెప్పారు. దీనిలో ఎలాంటి రాజీ పడొద్దని అధికారుల్ని హెచ్చరించారు. దీనికోసం అవసరమైతే అంతర్జాతీయ స్థాయి నగరాలను అధ్యయనం చేయాలన్నారు. ఫ్యూచర్ సిటీలోకి అంతర్జాతీయ స్థాయి సంస్థలను తీసుకురావాలనీ, దీనికోసం పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపాలని చెప్పారు. అయితే ఫ్యూచర్‌సిటీలో తొలుత ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేయాలనీ, ఆ తర్వాతే భూ కేటాయింపులు చేయాలని సూచించారు. 1,500 ఎకరాల్లో డేటా సిటీ ఏర్పాటు చేయాలనీ, వాటి నీటి అవసరాలకోసం సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను (ఎస్టీపీ)లు వినియోగించు కోవాలని చెప్పారు. కేంద్రం ప్రకటించిన హెల్త్ క్లస్టర్ ను ఫ్యూచర్ సిటీ కి వచ్చేలా చర్య లు తీసుకోవాలనీ, దీనికోసం అవసరమైతే ప్రధాని మోడీని కలిసి హెల్త్ క్లస్టర్ కోసం ప్రత్యేక విజ్ఞప్తి చేద్దామని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఫ్యూచర్ సిటీలోనే ప్రజా ప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టులకు 500 ఎకరాలు కేటాయించాలని ఆదేశించారు. అలాగే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీ), డేటా సెంటర్ల కోసం కరీంనగర్, వరంగల్, విజయవాడ రోడ్ల సమీపంలోని ప్రభుత్వ భూముల్ని గుర్తించాలని ఆదేశించారు. ఈ కేంద్రాలు సాధ్యమైనం తగా ద్వితీయ శ్రేణి నగరాలల్లో ఏర్పాటయ్యేలా విధాన రూపకల్పన చేయాలని చెప్పారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మూడు నెలల్లో టీ ఫైబర్ కు కనెక్ట్ కావాల్సిందేననీ, దీనిలో ఎవరికీ ఎలాంటి మినహాయింపులు ఉండబోవని స్పష్టంచేశారు. హైదరాబాద్ పురోగతిని మార్చే బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశించారు. అంతకుముందు పరిశ్రమల శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక పురోగతి, ఫ్యూచర్ సిటీ ప్రాధాన్యతలను వివరించారు.

## సోషల్ మీడియాను ఊపేస్తోన్న

# కాక్‌రోచ్ జనతా పార్టీ'..

### కేవలం 76 గంటల్లోనే 45 లక్షల మంది ఫాలోవర్లు

**న్యూఢిల్లీ సామాజిక తెలంగాణ న్యూస్/ మే 20**
సుప్రీకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో సోషల్ మీడియాలో పుట్టుకొచ్చిన ఒక వ్యంగ్య రాజకీయ పార్టీ ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. కేవలం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , కాన్వా డిజైన్ల సహాయంతో రాత్రికి రాత్రే ఏర్పాటైన ఈ 'కాక్‌రోచ్ జనతా పార్టీ' (జబీూ) కేవలం 76 గంటల్లోనే ఏకంగా 45 లక్షల (4.5 మిలియన్ల) పైగా ఫాలోవర్లతో దూసుకుపోతోంది. 30 ఏళ్ల పబ్లిక్ రిలేషన్స్ విద్యార్థి, మాజీ పొలిటికల్ సోషల్ మీడియా వాలంటీర్ అభిజీత్ దిప్కే ఈ వినూత్న డిజిటల్ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఈ పార్టీకి ఒక రాజ్యాంగం, ప్రత్యేక వెబ్‌సైట్, ఐదు సూత్రాల మేనిఫెస్టో కూడా ఉంచింది.ఇటీవల ఒక కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ, ఉద్యోగాలు లేక సమాజంలో సరైన స్థానం దొరకని కొందరు యువకులు బొద్దింకల (కాక్‌రోచ్‌లు) లాగా తయారవుతున్నారని, వారు ఆర్టీఐ కార్యకర్తలుగా మారి అందరిపై విమర్శలు చేస్తున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశాడు. అయితే దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, అవినీతి, రుపాయి పతనం, ఇంధన ధరలు, పేపర్ లీకేజీల సమస్యలతో ఇప్పటికే తీవ్ర అసంతృప్తితో ఉన్న యువతకు ఈ వ్యాఖ్యలు తీవ్ర ఆగ్రహాన్ని తెప్పించాయి. వ్యవస్థ తమను బొద్దింకలుగా చూస్తే, ఆ బొద్దింకలన్నీ ఏకమైతే ఎలా ఉంటుందో చూపిస్తామంటూ అభిజీత్ దిప్కే ఈ 'కాక్‌రోచ్ జనతా పార్టీ'ని స్థాపించాడు. దీంతో ఈ పార్టీని స్థాపించి సోషల్ మీడియాలో జాయిన్ అయితే కొద్ది గంటల్లోనే ఈ పార్టీకి విపరీతమైన మద్దతు లభించింది. ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్‌తో పాటు, ఎక్స్, ఫేస్‌బుక్ తదితర సోషల్ మీడియాలలో ఈ పార్టీకి దూసుకుపోతుంది. అయితే, తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని, నకిలీ డిగ్రీలతో వ్యవస్థను తప్పుదోవ పట్టించే వారిని ఉద్దేశించి మాత్రమే తాను ఆ వ్యాఖ్యలు చేశానని సీజేఐ తర్వాత వివరణ ఇవ్వగా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. మరోవైపు తమను తాము 'సోమరులు మరియు నిరుద్యోగుల గొంతుక'గా ప్రకటించుకున్న ఈ పార్టీ, తమ నినాదాన్ని 'సెక్యులర్, సోషలిస్ట్,




డెమోక్రటిక్ మరియు లేజీ (సోమరి)' అని పిలుచుకుంటోంది. అలాగే ఈ పార్టీలో చేరడానికి వింతైన అర్హతలను కూడా పెట్టింది. ఇందులో చేరేవారు బలవంతంగా లేదా ఇష్టపూర్వకంగా నిరుద్యోగి అయి ఉండాలని, రోజుకు కనీసం 11 గంటల పాటు ఫోన్ లేదా ఇంటర్నెట్ వాడుతూ ఉండాలి, అలాగే నిత్యం సోషల్ మీడియాలో ప్రజా సమస్యలపై గళం విప్పే అలవాటు ఉండాలని తెలిపింది. అలాగే వీరు విడుదల చేసిన ఐదు సూత్రాల మేనిఫెస్టో మాత్రం భారత రాజకీయ, వ్యవస్థాగత లోపాలపై తీవ్రంగా స్పందిస్తోంది. రిటైర్మెంట్ తర్వాత ఏ ప్రధాన న్యాయమూర్తికీ రాజ్యసభ సీటు ఇవ్వకూడదని, ఓటర్ల జాబితా నుండి అర్హులైన ఓట్లు తొలగిస్తే చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌ను ఉపా (ఖూసాూ) చట్టం కింద అరెస్ట్ చేయాలని, పార్లమెంటు మరియు క్యాబినెట్‌లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఈ మేనిఫెస్టో డిమాండ్ చేస్తోంది. కార్పొరేట్ సంస్థల చేతుల్లో ఉన్న మీడియా లైసెన్సులను రద్దు చేసి స్వతంత్ర మీడియాకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఒక పార్టీ నుండి గెలిచి మరో పార్టీలోకి మారే ఎమ్మెల్యేలు లేదా ఎంపీలపై 20 ఏళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించాలని కూడా పేర్కొంది. అలాగే ఈ పార్టీ ఆర్టీఐ పరిధిలోకి వస్తుందని, ఎలాంటి రహస్య విరాళాలు తీసుకోబోమని స్పష్టం చేసింది.

# నేటి నుంచి సరస్వతీ పుష్కరాలు

మొదటి తరువాయి

ఎండలు ఎక్కువగా ఉన్నందున భక్తులు ఆరోగ్యం కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పుష్కరాలు ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా జరగాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ పుష్కర శుభాకాంక్షలు తెలిపారు. మే 21వ తేదీ ఉదయం 5:43 గంటలకు తొలి పుష్కర స్నానంతో సరస్వతీ అంత్య పుష్కరాలు ప్రారంభంకానున్నాయి. తొలి పుష్కర స్నానం కంచి స్వామి విజయేంద్ర సరస్వతి చేయనుండగా, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభం కానుంది. 12 రోజుల పాటు కొనసాగే ఈ పుష్కరాలకు సుమారు 30 నుంచి 40 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ. 30.63 కోట్లతో భారీ ఏర్పాట్లు చేపట్టింది.

భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు
పుష్కర ప్రాంతంలో భద్రత కోసం 200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. 100 మంది గజ ఈతగాళ్లను నియమించడంతో పాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, సేఫ్టీ బోట్లను మోహరించారు. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రత్యేక హారతి, తెప్పోత్సవాలకు కూడా భారీ ఏర్పాట్లు చేశారు. అదనంగా రూ. 1.20 కోట్లతో ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు చేయగా, నాగేంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తి చేశారు. మీడియా సెంటర్ను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది.



భక్తుల కోసం ప్రత్యేక సదుపాయాలు
- 23 ప్రాంతాల్లో భారీ పార్కింగ్ సదుపాయాలు
-245 ఎకరాల్లో 1.70 లక్షల వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు
- 90 షటిల్ బస్సులతో రవాణా సదుపాయం
- ఘాట్ల వద్ద చలువ పందిళ్లు, కాయిర్ మ్యాట్లు అందుబాటులో
-తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు
- 500 ప్రత్యేక టాయిలెట్లు ఏర్పాటు
-300 మంది వైద్య సిబ్బందితో మెడికల్ క్యాంపులు
-అన్ని ప్రధాన ప్రాంతాల్లో అంబులెన్సులు సిద్ధం

# ఆసిఫాబాద్ లో ఇందిరమ్మ పండుగకు రాష్ట్ర ముఖ్యమంత్రి రాక

మొదటి తరువాయి

రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు.
నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అనేక మంది లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించడం జరిగిందని, ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. జూన్ 2వ తేదీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఇందిరమ్మ నిర్మాణం పండుగ ప్రారంభమవుతుందని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొననున్నారని తెలిపారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి జిల్లాలోని 3 గ్రామాలను పరిశీలిస్తారని తెలిపారు. జిల్లాలోని కొకారి గ్రామంలో గిరిజన బిడ్డలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిందని, ఆదివాసీల ఇండ్ల కష్టాలు తొలగించిందని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి, రేషన్ కార్డులు, ఇందిరా మహిళా శక్తి, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టి మహిళను ఇంటి పెద్దగా గుర్తించి సంక్షేమ ఫలాలను అందిస్తుందని తెలిపారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, విద్య సంస్థలను బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తూ ప్రజలకు అందుబాటులో స్థానికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడంతో పాటు, మరింత వేగవంతమైన, మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వ వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాలల ద్వారా వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించి ప్రజలకు మరింత చేరువలో వైద్యాన్ని ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం 2వ విడతలో అర్హులైన ప్రతి నిరుపేదకు ఇండ్లు మంజూరు చేస్తామని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో 2026–28 సంవత్సరానికి గాను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అర్హులైన పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారుల సెలక్షన్ లిస్టులో అవక తవకలు

**-మాజీ ఎంపిటిసి ఏనుగు నాగరాణి-లక్ష్మణ్**







సామాజిక తెలంగాణ , మల్హర్ (మే 20)
ఈ సందర్బంగా మాజి ఎంపిటిసి నాగరాణి-లక్మణ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొండంపల్లి గ్రామ గ్రామంలో ప్రభుత్వం మొదటగా ఇందిరమ్మ కమిటీ పేరుతో ఇల్లు ఇల్లు తిరిగి సెలక్షన్ చేసి అధి కారులకు పంపడం జరిగింది. గ్రామ ప్రజలు సంతృప్తిగా ఉన్న తరుణంలో మళ్ళీ కొత్తగా సర్పంచులు ఎన్నికైనా తరువాత అధికారులకు తెలియదు కాబట్టి మళ్ళీ మొదటగా సెలక్షన్ ఐనా లబ్ధి దారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండ అనాలోచనతో మళ్ళీ కొత్త వారి పేర్లు అనగా ప్రతినిధులకు మరియు అధికారులకు అనుకూలమైన వారి పేర్లు అనగా ఇంతకు ముందు గతం లో ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ ఐనవారి పేర్లను మార్చి,ప్రబత్వం గతం లో ఇందిరమ్మ ఇల్లు వచ్చిన వారికి ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ లేదు అని చెప్పినప్పటికి కూడా వీరితో పాటు అంటే ఇందిరమ్మ ఇల్లు గతం లో ఉన్న వారితో పాటు వారికి అనుకూలం ఉన్న వాళ్ళ పేర్లు నమోదు చేసి మొదటగా సెలక్షన్ చేసిన వారి పేర్లు తొలిగించడం జరిగిందనీ, దీని వల్ల మొదటగా సెలక్షన్ అయినా నిజమైన లబ్ధి దారులకు అన్యాయం జరిగిందనీ, కావున గ్రామం లో తక్షణమే మొదటగా సెలక్షన్ చేసిన వారి పేర్లు మాత్రమే మొదటగా గుర్తించాలని ఎందుకంటే మొదట సెలక్షన్ చేసిన వారి పేర్లు తొలగించడం వల్ల వారిని అవమానం పర్చి న్నట్టు గా ఐతుందనీ,ఎందుకంటే నిజమైన లబ్ధి దారులను తొలగించడం బాధకరం గా భావించి వారికీ నాయం చేయాలనీ పై అధికార్లను కోరడం జరుగుతుందన్నారు.

# పాలమూరు ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ మోసం చేసింది

**- అనుమతులు లేకుండానే 28 వేల కోట్లు ఖర్చు చేశారు..**
**-పేరుకు మాత్రమే పనులు**
**-అందుకే సీఎం రేవంత్ ను కలిసాం..**
**-ఇక సవాలుగా తీసుకొని లక్ష్మీదేవి పల్లిని పూర్తి చేస్తాం..**
**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టీకరణ..**




షాద్ నగర్ ( సామాజిక తెలంగాణ ప్రతినిధి)మే 20:
పాలమూరు ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ కేవలం షో పుటప్ చేసింది.. ఇంత పెద్ద ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించి కేటాయించిన నిధుల్లో సగం మాత్రమే ఖర్చు చేసింది.. ఆ సొమ్ము కూడా అవినీతిపాలైంది.. అందుకే లక్ష్మీదేవి పల్లి అలా మిగిలిపోయింది.. ఇప్పుడు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలమంతా పట్టుబట్టి సీఎంను కలిసాం.. ప్రాజెక్టు పనులను ఒకదానికి తీసుకొస్తున్నాం.. ప్రతిష్టాత్మక ఈ ప్రాజెక్టుకు ప్రాణం పోస్తాం.. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను పూర్తి చేస్తాం.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్, పాలమూరు ప్రాజెక్టు విషయంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి సీఎంను కలిసిన ఆయన ఈ సందర్భంగా హలో షాద్ నగర్ తో మాట్లాడారు. కెసిఆర్ ఆనాడు పాలమూరు ప్రాజెక్టు ఎజెండా గాని మహబూబ్ నగర్ పార్లమెంట్ నుంచి పోటీ చేసి విజయం సాధించారని, కానీ తరువాత ప్రాజెక్టును పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ఆరు లిఫ్టుల్లో నాలుగు మాత్రమే పనులు జరిగాయని, అవి కూడా కాలువల విషయంలో విధివిధానాలు పాటించకుండా, భూసేకరణ చేయకుండా ఇష్టారాజ్యంగా పనులు చేశారని అన్నారు. ప్రాజెక్టుకు సంబంధించి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్రజలను వంచించారని ఆరోపించారు. ప్రాజెక్టుకు గతంలో కేటాయించిన 55 వేల కోట్లలో 28 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, అందులో కూడా విపరీతమైన అవినీతి జరిగిందని అన్నారు. సాగునీటి ప్రాజెక్టు పేరు చెప్పి తాగునీటికి అనుమతులు తీసుకొని ఘనత వహించారని ధ్వజమెత్తారు. ఇక స్థానికంగా కేసీఆర్ నుంచి స్థానిక నాయకుల వరకు లక్ష్మీదేవి పల్లి గురించి ఎన్నికల్లో మాట్లాడారని, ఇక్కడ రిజర్వాయర్ నిర్మిస్తే నెత్తి మీద కుండ ఉన్నట్లే అని నమ్మించారని కానీ ఎక్కడ కూడా పనులు జరగలేదని అన్నారు. లక్ష్మీదేవి పల్లి నిర్మించకపోతే ఓట్లు అడగమని చెప్పారని గత ఎన్నికల్లో సిగ్గులేకుండా ఓట్లు అడిగితే ప్రజలు కర్రు కావాల్సి వాత పెట్టారని విమర్శించారు. గత ప్రభుత్వ పాలనలో సాధారణంగా మున్సిపాలిటీలో జరిగే అవినీతి నిర్మాణాలకు పైరవీలతో అనుమతులు ఇచ్చినట్లు కెసిఆర్ ఫామ్ హౌస్ లో కూర్చొని పాలమూరు అనుమతులు ఇచ్చేసారని ఎద్దేవా చేశారు.

**కేటీఆర్ పోరు లక్ష్మీదేవి పల్లి నుంచి చేయాలి..**

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరుబాట నిర్వహిస్తున్నట్లు, నియోజకవర్గంలో జరిగే ఈ కార్యక్రమానికి కేటీఆర్ రానున్నట్లు చెబుతున్నారని అయితే కేటీఆర్ తన పోరుబాటను లక్ష్మీదేవి పల్లి నుంచి చేపడితే బాగుంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సలహా ఇచ్చారు. అక్కడికి వెళితే ఎంత భూమిని సేకరించారు.. ఎంత శాతం పనులు చేశారు.. 10 ఏళ్ల పాలనలో ఏం వెలగబెట్టారు.. అన్న విషయాలు అక్కడ నుంచే ప్రజలకు చెప్తే బాగుంటుందని అన్నారు. పాలమూరు ప్రాజెక్టు దుస్థితిలో ఉండడానికి, లక్ష్మీదేవి పల్లి జలాశయం ఒక అంగుళం కూడా ముందుకు కదలకపోవడానికి కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్, కేటీఆర్ లే కారణమని ఈ సందర్భంగా ఆయన విమర్శించారు.

**పట్టు బట్టి సాధించాం..**

ఎన్నికలకు ముందు ప్రతిపక్షంలో ఉండి లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కోసం తాను ఎన్నో పోరాటాలు చేశానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గుర్తు చేశారు. ఇందులో భాగంగానే అధికారంలోకి రాగానే ఈ రిజర్వాయర్ పై గతంలో సీఎంను, మంత్రులను కూడా కలిశానని అన్నారు. ఇందులో భాగంగానే తాజాగా ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలమంతా కలిసి సీఎంను కలవడం జరిగిందన్నారు. పెండింగ్ లో ఉన్న పనులు, భూ సేకరణ, నిధుల కేటాయింపు తదితర అంశాలపై చర్చించడం జరిగిందని వెల్లడించారు. అదేవిధంగా తాను, పరిగి ఎమ్మెల్యేతో కలిసి లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ అవసరం గురించి సీఎం దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. ముఖ్యమంత్రి కూడా సానుకూలంగా స్పందించి పాలమూరు ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారని తెలిపారు. అదేవిధంగా లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కు కూడా ఆయన గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం సంతోషకరమని అన్నారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ పూర్తయితే షాద్ నగర్ నియోజకవర్గంలో సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు.

# యూరియా బుకింగ్ యాప్‌పై ఎరువుల డీలర్లకు అవగాహన కార్యక్రమం

**-వ్యవసాయ అధికారి రాజ్ కుమార్**



జగిత్యాల సామజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి
ఇబ్రహీంపట్నం:మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో యూరియా బుకింగ్ యాప్‌పై ఎరువుల డీలర్లు,వాలంటీర్లకు బుధవారం అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ..యాప్ ద్వారా యూరియా బుకింగ్ విధానం,రైతులకు పారదర్శకంగా ఎరువుల సరఫరా మరియు స్టాక్ లభ్యత వివరాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న వరి రకాలను రైతులకు సూచించాలని,విత్తనాలు మరియు ఎరువుల విక్రయంలో ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని డీలర్లను ఆదేశించారు.ప్రతి విక్రయానికి రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని,బిల్లు ఇవ్వని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నకిలీ విత్తనాలు లేదా నాణ్యత లేని ఎరువులు విక్రయిస్తే ఎరువుల నియంత్రణ ఉత్తర్వుల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని డీలర్లు ,వాలంటీర్లకు సూచించార ు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సిబ్బంది,డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## చాయ్ వాసనలో ప్రపంచం - మంజుల పత్తిపాటి

**-టేక్మాల్ ప్రతి నిధిఅశోక్ -**

( సామాజిక తెలంగాణ
విద్యార్థుల కనురెప్పల మాటున దాగిన నిద్రను దూరం చేసి...
చదువుల దారిలో వెలుగై నిలుస్తుంది టీ..!
మంచు కొండల్లో పహారా కాస్తున్న సైనికుల
గుండెల్లో వేడి నింపి నూతనత్తేజాన్ని ఇస్తుంది టీ..!
సాయంత్ర వేళలో వర్షపు తుంపరలు మేనుపై
సంగీత కచేరి చేస్తుంటే...
తుంటరి పిల్ల గాలులు మధుర జ్ఞాపకాలను తట్టి మేలుకొలుపుతుంటే...
నులివెచ్చని టీ గొంతులోకి జారుతుంటే..
అలసిన జీవితం మీద
ఆశలు తిరుగుబాటు చేసే..!
నక్షత్రాల పందిరి కింద
ఒక చుక్క టీ పెదవిని తాకగానే...
మంజుల కవితా కలానికి మత్తెక్కి
కాలం దాచిన మగువ చెమట
చాయ్ రంగులో కరిగిన సంధ్యలా...
ఆమె అక్షరాలు గుండెలో తిరుగుబాటు చేసే..!
మౌనం ఎప్పుడూ ఓటమి కాదని...
గాయాల గర్భంలో గుసగుసలాడే అక్షరానికి
ధైర్యం నేర్పింది టీ..!
ఒంటరి మనసుల అంచులపై
ఆత్మీయతగా ఆవిరై నిలిచి,
చీకటిలో చిగురించే చిన్న ఆశలా
ప్రతి హృదయంలో వెలుగై మిగిలిపోతుంది టీ..!



టీ ప్రియులందరికీ అంతర్జాతీయ చాయ్ (మే 21) దినోత్సవ శుభాకాంక్షలు.
రచన: పత్తిపాటి మంజుల
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218

## కార్యకర్తల సంక్షేమమే మా ధ్యేయం తట్టు నారాయణ (టిఎన్ఆర్ )



జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి మే 20.
సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షులు తట్టు నారాయణలి మరియు వివిధ గ్రామాల సర్పంచులు జహీరాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు ఆదేశాల మేరకు
జహీరాబాద్ మండలంలోని
1. అల్గోల్‌లి
2. కొత్తూరు ( బి )
3. తుమ్ కుంటా
4. అర్జున్ నాయక్ తాండ
5. మల్చల్మా తాండ

గ్రామాలకు సంబంధించిన ఎనిమిది చెక్కులకు గాను మొత్తం 1,02,000 /-లక్ష రెండు వేయిల రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ మండల సర్పంచులు మరియు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆయా గ్రామాలకు వెళ్లి స్వయంగా అందజేశారు కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు మచ్చేందర్ ,చల్లా శ్రీనివాస్ రెడ్డి ,గోవర్ధన్ రెడ్డి , రాజు ,మల్లికార్జున్ ,వెంకట్ , మోహన్ రాథోడ్ జనార్దన్ రెడ్డి ,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హీరు రాథోడ్ ,మాజీ సర్పంచులు , జగదీశ్ , చిన్నా రెడ్డి ఆయా గ్రామాలా పార్టీ అధ్యక్షులు రమేష్ రెడ్డి ,సహీద్ , లక్ష్మణ్ ,అల్గోల్ ఉపసర్పంచ్ శ్రీమతి బుజ్జమ్మ గారు, నాయకులు ప్రభాకర్ బాబు , అనిల్ ,శ్రీకాంత్ , మధు ముబీన్ ,మారుతీ తదితరులు ఈ సదర్భంగా తట్టు నారాయణ మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు గారి సహకారంతో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ ప్రజల కోసం బిఆర్ఎస్ పార్టీ నాయకులమందరము నిత్యం అందుబాటులో ఉంటామని తెలియజేసారు

## మక్తల్ 16వ వార్డులో డ్రైనేజీ పనులు ప్రారంభం



మక్తల్ మే 20 (సామాజిక తెలంగాణ)
మక్తల్ మున్సిపాలిటీ 16 వ వార్డులో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి గారి ఆదేశాల మేరకు డ్రైనేజీ పనులను స్థానిక వార్డు కౌన్సిలర్ అల్మూరి పావని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి వాకిటి శ్రీహరి గారి సహకారంతో సీసీ రోడ్లు పనులు ప్రారంభించామని, తాజాగా డ్రైనేజీ పనులను సైతం ప్రారంభించామని అన్నారు కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ శాలం నాయకులు అల్మూరి రవికుమార్ వల్లంపల్లి మధు శ్రీనివాస్ ప్రణయ్ దామరగిద్ద రాము దీపక్ కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ వ్యర్థాల విషయంలో నిర్లక్ష్యం వద్దు

-ఇరు గ్రామపంచాయతీలను సందర్శించిన ఎంపీ ఓ శ్రీపతి బాపురావు.





మంచిర్యాల జిల్లా ప్రతినిధి,మే 20, (సామాజిక తెలంగాణ): జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు బుధవారం మండలంలోని మిట్టపల్లి, కాన్కూరు రెండు గ్రామ పంచాయతీలను యాప్ ఇన్స్పెక్షన్‌లో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని, ప్లాస్టిక్ వ్యర్థాల విషయంలో నిర్లక్ష్యం వద్దు అని ఎక్కడా ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూడాలని, ప్లాస్టిక్ వాడకం నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటింటి చెత్త సేకరణలో ట్రాక్టర్లకు గన్ని సంచులు అమర్చి తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి కంపోస్టు షెడ్‌లో వర్మీ కంపోస్ట్ ఎరువు తయారు చేయాలన్నారు. ఉపాధిహామీ పనులకు కూలీల సంఖ్య పెంచడంతో పాటు పనిచేసే చోట టెంట్, తాగునీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన అన్ని రిజిస్టర్లను సక్రమంగా మెయింటెన్ చేసి అప్‌డేట్‌లో ఉంచాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి, పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే నర్సరీలోని మొక్కలకు ప్రతిరోజూ నీరు అందించాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ హౌసింగ్ కాంక్ష, పంచాయతీ కార్యదర్శులు బొడ్డు సాయి, సురేందర్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## డిసిసి అధికార ప్రతినిధి పెండ్యాల మహేష్ పుట్టినరోజు సందర్భంగా తబిత ఆశ్రమంలో అన్నదానం నిర్వహించిన- మహేష్ మిత్ర బృందం



మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ ఓ బి సి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బహుజన బిడ్డ పెండ్యాల మహేష్ పుట్టినరోజు సందర్భంగా రామగుండంలోని తబిత ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగు కుమార్ గౌడ్ మాట్లాడుతూ పెండ్యాల మహేష్ అన్న ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మన గ్రామం నుంచి అంచలంచలుగా ఎదుగుతున్న యువ నాయకుడు మహేష్ మరింత ఉన్నత స్థాయిలో ఉండాలని ప్రజల కష్టాల్లో నష్టాల్లో తోడు ఉండే మహేష్ కి మేము అందరం సపోర్టుగా ఉండి రాబోయే రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తబిత ఆశ్రమంలో అన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెండ్యాల మహేష్ మిత్ర బృందం పెద్దంపేట గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెరుగు కుమార్ గౌడ్ కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె రవీందర్ యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఊరేటి మహేష్ గౌడ సంఘం డైరెక్టర్లు మెరుగు నరసయ్య గౌడ్ పైడిపల్లి ప్రసాద్ గౌడ్ మెరుగు వెంకటేష్ గౌడ్, వేల్పుల కుమార్ యాదవ్ పల్లె నగేష్ పెండ్యాల వెంకటేష్ తబిత ఆశ్రమం నిర్వాహకులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

## దేశవ్యాప్తంగా కెమిస్టుల బంద్ విజయవంతం -జమ్మికుంటలో ప్రశాంతంగా నిర్వహణ



సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 20 మే 2026

దేశవ్యాప్తంగా All India Organisation of Chemists and Druggists (AIOCD) ఆదేశాల మేరకు మే 20న నిర్వహించిన ఆల్ ఇండియా కెమిస్టుల బంద్ జమ్మికుంటలో విజయవంతంగా జరిగింది.ఆన్లైన్ ద్వారా విచ్చలవిడిగా మందులు అమ్మడం, మాదకద్రవ్యాల దుర్వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో యువత చెడు ప్రభావాలకు గురవుతున్నారని కెమిస్టులు ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఆన్లైన్‌లో నకిలీ మందులు విక్రయాలు పెరుగుతుండటంతో ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతోందని పేర్కొన్నారు.ఈ సమస్యలపై ప్రభుత్వ దృష్టి ఆకర్షించేందుకు ఒకరోజు బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో జమ్మికుంట కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బంద్‌ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని అన్ని మెడికల్ షాపులు సహకరించాయి.ఈ బంద్ విజయవంతం కావడానికి సహకరించిన జమ్మికుంట కెమిస్ట్రీ సోదరులందరికీ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పైడిమర్రి వెంకటేశ్వర్లు, కె.ఆర్.వి. నరసయ్య, వెంకన్న, భాస్కర్ లింగం, శ్యామ్ కిషోర్, రమేష్, దేవేందర్, సత్యం, ప్రసాద్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# సురవరం. ప్రతాప్ రెడ్డి జీవితం సమాజానికి స్ఫూర్తిదాయకం

సామాజిక తెలంగాణ వనపర్తి మండలం మే 20 టౌన్ న్యూస్ ప్రతినిధి



సామాజిక రుగ్మతలకు ఎదురొడ్డి నిలిచిన మహానుభావులు సురవరం.ప్రతాప్ రెడ్డి. తెలంగాణ వైతాళికుడు ,బహుముఖ ప్రజ్ఞా శాలి సురవరం .సురవరం 130వ జయంతిని ఘనంగా నిర్వహిస్తాం. సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రివర్యులు. వనపర్తి మొట్టమొదటి ఎం.ఎల్.ఏ సురవరం.ప్రతాప్ రెడ్డి 130వ జయంతినీ ఘనంగా నిర్వహిస్తామని మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గౌరవ మాజీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సాహితీవేత్తలతో కలసి వారి స్వగృహంలో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి, మేధావి, సాహితీవేత్త, న్యాయవాది సురవరం.ప్రతాప్ రెడ్డి జీవిత చరిత్రను ఆవిష్కరించడం ద్వారా భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. తన రచనలతో కేంద్ర సాహితీ అవార్డు పొందిన మహనీయుడు సురవరం అని సామాజిక రుగ్మతలకు ఎదురొడ్డి నిలిచిన మహానుభావులు అదేవిధంగా దళిత దండోరా స్థాపించి అణగారిని వర్గాలకు అండగా నిలిచిన అపరమేధావి సురవరం.ప్రతాప్ రెడ్డి అని నిరంజన్ రెడ్డి కొనియాడారు. గోల్కొండ పత్రిక స్థాపించి జర్నలిస్టులకు ఆదర్శప్రాయునిగా నిలిచిన సురవరం 130వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి సహకరించాలని పిలుపునిచ్చారు. సురవరం .ప్రతాప్ రెడ్డి పేరు స్థిరస్థాయిగా



ఉండాలని వారి పేరిట గ్రంథాలయం, సురవరం పార్కులో వారి కాంస్య విగ్రహం ఏర్పాటు చేశామని నిరంజన్ రెడ్డి అన్నారు. ఇట్టి సురవరం జయంతి ఉత్సవాలలో ముఖ్యతిధులుగా వారి జీవితంపై పరిశోధన చేసిన గన్నమరాజు.గిరిజా మనోహర్ బాబు మరియు సాగునీటి రంగంలో పరిశోధన చేసి, సాగునీటి రంగంలో పనిచేసి సాగునీటి రంగ నిపుణులుగా పనిచేసిన శ్రీధర్ రావు దేశ్ పాండే సాగునీటి రంగంతో పాటు తెలంగాణ అస్తిత్వవాదంతో పాటు రాజకీయ సామాజిక అంశాలు విశ్లేషణ చేస్తున్న సహచర ఉద్యమకారుడు వి.ప్రకాష్ గారు పాల్గొంటారని కాబట్టి సాహితీవేత్తలు,విద్యావేత్తలు,సమాజం పట్ల పట్టింపు ఉన్న విజ్ఞులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలి అని నిరంజన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమములో జిల్లా మాజీ అధ్యక్షులు గట్టు యాదవ్ ,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, సాహితీ కళా వేదిక అధ్యక్షులు పలుస.శంకర్ గౌడ్ సాహితీవేత్తలు వీరయ్య, బలరామ్ బైరోజుద. చంద్రశేఖర్, కిరణ్ ,తిరుమలేశ్, జోహెబ్ హుస్సేన్, కుమార్, తోట. శ్రీను ఉన్నారు.

## ఆర్ఎఫ్‌సీఎల్‌లో కార్మిక దోపిడీ, అక్రమ టెండర్ల స్కామ్ బహిర్గతం చేస్తాం - తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారులపై చర్యలు తీసేవరకు వెనక్కి తగ్గేది లేదు మహేందర్ గౌడ్

గోదావరిఖని, మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

ఆర్ఎఫ్‌సీఎల్ కంపెనీలో కార్మికుల దోపిడీతో పాటు భారీ స్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయని ఎన్‌హెచ్‌ఆర్‌సీ నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూవ్‌మెంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మహేందర్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. కంపెనీ ప్రారంభమైన నాటి నుంచి ఉద్యోగాల పేరిట నిరుపేదలను నమ్మించి మోసం చేస్తున్నారని, ప్రస్తుతం సరిపడా కార్మికులు లేకపోయినా తక్కువ మంది కార్మికులతోనే అధిక పనిభారం మోపుతున్నారని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలపై మేనేజ్‌మెంట్ ఎలాంటి స్పందన చూపడం లేదని విమర్శించారు. కంపెనీలోని డ్రమ్ములు, స్క్రాప్, పాత మెటీరియల్, ఎలక్ట్రానిక్ మోటార్లు, గ్యాస్ కట్టర్స్, కంట్రోల్ వాల్వ్స్, పైపులు, కేబుల్స్, నట్‌బోల్ట్స్ వంటి వస్తువులను ఎలాంటి అధికారిక టెండర్లు పిలవకుండా అక్రమ టెండర్ల ద్వారా ఎగుమతి చేస్తున్నారని, ఈ వ్యవహారంలో అన్ని విభాగాల అధికారుల సహకారం ఉందని ఆరోపించారు. వీటికి సంబంధించిన ఎలాంటి టెండర్ వివరాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో లేకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. స్టోర్స్, పర్చేస్, ఎలక్ట్రికల్, మెకానికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, హెచ్‌ఆర్, సివిల్, సేఫ్టీ అండ్ ఫైర్, ఫైనాన్స్ విభాగాల అండదండలతో ఈ భారీ స్కామ్ కొనసాగుతోందని పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాలుగా ఆర్‌టీఐ ద్వారా సమాచారం కోరుతున్నప్పటికీ సంబంధిత అధికారులు కావాలనే తప్పుడు సమాచారం ఇస్తూ అసలు విషయాలను దాటవేస్తున్నారని, అక్రమాలను కప్పిపుచ్చేందుకే ఇలా చేస్తున్నారని ఆరోపించారు. అయితే ప్రతి అంశానికి సంబంధించిన పూర్తి ఆధారాలు తన వద్ద ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ అక్రమాలపై అన్ని ఆధారాలను సేకరించి త్వరలోనే ఢిల్లీ విజిలెన్స్ విభాగానికి ఫిర్యాదు చేసి పూర్తి స్థాయి విచారణ జరిపిస్తామని, ఆర్ఎఫ్‌సీఎల్‌లో జరుగుతున్న అవినీతిని బహిర్గతం చేస్తామని తెలిపారు. తప్పుడు సమాచారం ఇచ్చి నిజాలను దాచిపెట్టిన అధికారులపై కఠిన చర్యలు తీసుకునే వరకు వెనక్కి తగ్గేది లేదని, చివరి వరకు పోరాడి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా చేస్తానని మహేందర్ గౌడ్ పత్రికా ప్రకటనలో హెచ్చరించారు

# ."శ్రమశక్తి" అవార్డు గ్రహీతలకు సన్మానం

మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ INTUC RG 1 బ్రాంచ్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ కచ్చకాయల సధానందం అధ్యక్షతన ఈ రోజు తెలంగాణ రాష్ట్ర మినిమం వెజెస్ అడ్వైసరీ బోర్డు ఛైర్మెన్ scmlu intuc సెక్రటరీ జనరల్. ఆల్ ఇండియా అఖ్‌బిఎ జనరల్ సెక్రటరీ. పర్మనెంట్ వెజ్ బోర్డు సభ్యులు. జనక్ ప్రసాద్ గోదావరిఖని కీ వచ్చిన సందర్భంగా స్థానిక జనక్ భవన్ లో శ్రమ శక్తి అవార్డు గ్రహీతలు అయినటువంటి ఆరెపల్లి శ్రీనివాస్(ట్రైసన్ శ్రీను) ను మరియు వడ్డేపల్లి దాస్ ను జనక్ ప్రసాద్ గారి సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ గారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ లో అఖ్‌బిఎ బలోపేతం కొరకు పాటు పడుతున్న ఇద్దరు నాయకులకు శ్రమ శక్తి అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో సింగరేణి సంస్థలో అఖ్‌బిఎ లో పని చేస్తున్న కార్మీక నాయకులకు మరింత ఎక్కువ మందికి ఈ అవార్డు రావాలని కోరుకుంటున్నాను అని రావాడానికి కృషి చేస్తానని తెలిపారు. మరియు కార్మీకుల హక్కుల కోసం పని చేస్తున్న intuc బలోపేతం కొరకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని మొన్న ఈ మధ్య యాజమాన్యం తో మాట్లాడి మెడికల్ బోర్డు కంటిన్యూ చేయడానికి అఖ్‌బిఎ కృషి చేసిన విషయాన్ని ప్రతి ఒక్క కార్మీకునికి చేరే విదంగా నాయకులు కార్యకర్తలు పని చేయాలని కోరారు.



మీరు అఖ్‌బిఎ బలోపేతం చేయడానికి పని చేసిన ఏ నాయకునికైనా ఇటువంటి అవార్డులు నడుచు కుంటూ వస్థాయని నేను హామీ ఇస్తున్నానని తెలిపారు.ఇంకా పెర్క్స్ మీద IT మాఫీ విషయాన్ని అదే విధంగా ట్రైనింగ్ పూర్తి చేసి పోస్టింగ్ ల కొరకు వేచిచూస్తున్న 350 మందికి జూన్ రెండవ వారం లోగ జాయినింగ్ ఆర్డర్లు వస్తాయని అదే విధంగా కార్మీకుల స్వంత ఇంటి కల కూడా త్వరలో నెరవేరతుందని. ఇంకా అన్నింటికంటే ముఖ్యమైన విషయం మారుపేర్లు అంశం విజిలెన్స్ బాదితులకు ఉద్యోగాలు ఇప్పించే విషయం లో నా ఖంఠం లో ప్రాణం ఉన్నంత వరకు పోరాడి వారికీ ఉద్యోగాలు వచ్చే వరకు కృషి చేస్తానని పైన తెలిపిన అన్ని విషయాలలో మన IT మరియు పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి సహకారం తో కచ్చితంగా సాధిస్థానే నమ్మకం నాకు ఉందని ఇంకా రానున్న రెండున్నర సంవత్సరాల కాలంలో కొత్తగా తొమ్మిది బొగ్గ గనులను తెచ్చే విధంగా ప్రభుత్వం తో ఎప్పటికప్పుడు మాట్లాడు తున్న మని ఈ విషయాల పైన ఈ మధ్య కాలంలో శ్రీధర్ బాబు గారికి ముఖ్యమంత్రి గారికి దాదాపు పది సార్లు మన అఖ్‌బిఎ బృందం కలిసిందని పైన తెలిపిన అన్ని అంశాలు సాధించే వరకు ప్రభుత్వ పెద్దలకు కలుస్తునె ఉంటామని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యక్షులు ధర్మపురి. జాయింట్ జనరల్ సెక్రటరీ గడ్డం కృష్ణ. కేంద్ర కమిటీ నాయకులు .నీరటి సాగర్. మంద రమేష్.పుట్ట రమేష్ బ్రాంచ్ కార్యదర్శులు గుండేటి శ్రీనివాస్. ఎదులాపురం శ్రీనివాస్అసిస్టెంట్ సెక్రటరీ శనిగరపు అనిల్.పిట్ సెక్రటరీలు L. ఆంజనేయులు. కంకల రమేష్. గాదె సంపత్. జబ్బార్ బాయ్.పూసల శ్రీనివాస్. ఖాదర్ బాయ్. పోరండ్ల మురళి. 2a పిట్ సెక్రటరీ సధానందం.ఏరియా ఆసుపత్రి పిట్ సెక్రటరీ కుమార్.తో పాటుగా ఎలుకపెల్లి ఆంజనేయులు. బైస బాపు.తిరుపతి గౌడ్. తదితరులు పాల్గొన్నారని RG 1 ఉపాధ్యక్షులు k. సదానందం తెలిపారు.

# జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో కిషోర బాలికల కోసం ప్రత్యేక వైద్య శిబిరం ప్రారంభం

**సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట20 మే 26**

జమ్మికుంట పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో కిషోర బాలికల కోసం ప్రత్యేక వైద్య శిబిరం ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ప్రారంభించారు.మెప్మా మరియు వావిలాల ప్రాథమిక వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిబిరంలో వైద్యులు చందన కిషోర బాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ శ్రవణ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ 15 నుండి 18 సంవత్సరాల మధ్య





వయస్సు గల కిషోర బాలికలకు హిమోగ్లోబిన్, షుగర్ వంటి కీలక పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బాలికలు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో ముఖ్యమని సూచించారు. అలాగే బాలికలకు ఆరోగ్య సంబంధిత సందేహాలను నివృత్తి చేసేందుకు ఈ నెల 23వ తేదీ వరకు ప్రత్యేక వైద్య శిబిరం కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ మొలుగు చందన, హెల్త్ సూపర్వైజర్ అరుణ, కొండపాక సదానందం, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం రాధ, మెప్మా సిఎల్ అర్పిలు జ్యోతి, ఆశ వర్కర్లు మరియు కిషోర బాలికలు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల హక్కులు సాధించేంతవరకు కొట్లాడుతా ఉద్యమకారుల కమిటీ సభ్యులు, మాజీ ఎంఎల్ సి రాములు నాయక్

**బషీర్ బాగ్, మే 20 (సామాజిక తెలంగాణ) :**

తెలంగాణ ఉద్యమకారుల హక్కులు సాధించేంతవరకు కొట్లాడుతానని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఉద్యమకారుల కమిటీ సభ్యులు, మాజీ ఎంఎల్ సి రాములు నాయక్ అన్నారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు వొరుగంటి ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఉద్యమకారుల సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించేందుకు సిఎం రేవంత్రెడ్డి చిత్తశుద్ధితో ఉన్నారని తెలిపారు. అందుకే, ప్రత్యేకంగా ఉద్యమకారుల కమిటీని నియమించారని, అందులో తాను సభ్యుడిగా ఉండటం సంతోషంగా ఉన్నదన్నారు. ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు, గుర్తింపుకార్డులు, ప్రతి నెల పెన్షన్, హెల్త్ కార్డు, ఉచిత రవాణా వంటి అనేక డిమాండ్లను సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రచారమే తప్ప, పనులు




జరగకపోవేన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రచారం తక్కువ, పనులు వేగంగా జరుగుతాయన్నారు. శాంతియుత పద్ధతిలో ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించుకొంటామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆనంద్ మాట్లాడుతూ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులివ్వాలని, ప్రతి నెల రూ.25 వేల చొప్పున పెన్షన్ ఇవ్వాలన్నారు. అదేవిధంగా 250 గజాల ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి రూ.10ల క్షల ఆర్థిక సాయం చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఉద్యమకారుల కమిటీ సభ్యులు మోతే శోభన్ రెడ్డి,, ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొంతం యాదిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జెనిగె విష్ణువర్ధన్, మహిళా అధ్యక్షురాలు జానకి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కె.వి. కృష్ణారావు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు బూందిల ఇంద్రకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్ గౌడ్, కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ భూమి కౌలు వేలం పాటకు గైరాజరైన దేవాదాయ శాఖ అధికారుల పైన తగు చర్యలు తీసుకోవా

**- దేవాలయ ఈవో జయరామయ్య పై అధికారులకు ఫిర్యాదు**

**సామాజిక తెలంగాణ/-నాంపల్లి:**

నాంపల్లి మండలం మరియు గ్రామము, రెవిన్యూ గ్రామం నాంపల్లి శివారు సర్వే నెంబర్లు. 533,534,9,200,లలో శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి దేవాలయ భూమి ఎ. 9.13 గుంటలు బహిరంగ కౌలు వేలం పాట తేది 20.05.2026 రోజు నిర్వహిస్తామని ప్రజలకు సమాచారం ఇచ్చి దేవాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి జయ రామయ్య నిర్ణీత సమయానికి వేలంపాట నిర్వహణకు హాజరు కాకపోవడం వల్ల, రైతులు ఫోన్లు చేసినప్పటికీ ఫోన్లు రిసీవ్ చేసుకోకుండా ఇబ్బందికి గురి చేసినందుకు, అతనిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా త్వరితగతిన దేవాలయ భూమిని బహిరంగ కౌలు వేలం పాట నిర్వహించాలని సవినయంగా రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. నాంపల్లి మండలంలోని రెవెన్యూ గ్రామం మరియు గ్రామపంచాయతీ నాంపల్లి లో గల శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి దేవాలయ భూములు సర్వే నెంబర్లు 533,534,9,200,లలో ఎ. 9.13 గుంటల భూమి శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి దేవాలయం దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో పట్టాభూమి ఉంది. అత్యంత పురాతనమైన దేవాలయం. అట్టి దేవాలయ భూమి అన్యాక్రాంతం అవుతుండడంతో అట్టి భూమిని పూర్తిగా సర్వే చేయించి సరిహద్దులు నిర్ణయించడం జరిగింది. అదేవిధంగా దేవాలయ భూమిలో దాతల సహకారంతో బోరు బావి తొవ్వించడం జరిగింది. బోరుబావిలో సమృద్ధిగా నీరు వచ్చింది. సర్వే నెంబర్ 9 లో ఒక ఎకరం తరి భూమి ఉంది. అట్టి దేవాలయ భూమిని బహిరంగ కౌలు వేలం పాట వేయాలని అసిస్టెంట్ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి గ్రామ పెద్దలు రైతులు విజ్ఞప్తి చేయగా

దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్





కమిషనర్ ఆదేశాల మేరకు కార్యనిర్వాహణాధికారి (ఇ ఓ ) జయరామయ్య తేదీ :20.05.2026 బుధవారం ఉదయం 11 గంటలకు నాంపల్లి మండల కేంద్రంలోని అంగడి బజారులో శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాల స్వామి దేవాలయ ప్రాంగణంలో బహిరంగ కౌలు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని నాంపల్లి తహశీల్దార్, ఎస్ ఐ పోలీస్ స్టేషన్ నాంపల్లి, గ్రామపంచాయతీ నాంపల్లి వారికి సమాచారం ఇవ్వడంతో పాటు, మీడియా ద్వారా ప్రకటన జారీ చేశారు. అదేవిధంగా గ్రామంలో దేవాలయ భూమి బహిరంగ కౌలు వేలం పాటలో నిర్ణీత సమయానికి పాల్గొనాలని, కౌలు వేలం పాటలో పాల్గొనడానికి పదివేల రూపాయలు డిపాజిట్ చెల్లించాలని గ్రామంలో డప్పు చాటింపు చేయించారు. దేవాలయ శాఖ నిర్ణయించిన బహిరంగ కౌలు వేలం పాటలో పాల్గొనడానికి రైతులు సుమారు 30 మంది హాజరయ్యారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి జయరామయ్య ఆ శాఖకు సంబంధించిన ఏ ఒక్క అధికారి దేవాలయ ప్రాంగణానికి హాజరు కాలేదు. అసలే మండుతున్న ఎండలు రైతులు వేలం పాటలో పాల్గొనడానికి వచ్చి గంటల తరబడి నిరీక్షించినప్పటికీ దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు దేవాలయ ప్రాంగణానికి చేరుకోలేదు. అంతేకాకుండా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు రైతులు బహిరంగ కౌలు వేలం పాట జరుగుతుందా లేదా అని సమాచారం తెలుసుకోవడానికి శరవాణి ద్వారా ఫోన్ చేసినప్పటికీ కనీసం స్పందించలేదు.దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు రైతులకు తప్పుడు సమాచారం ఇచ్చి మోసానికి పాల్పడి వారి సమయాన్ని వృథా చేసిన ఎండోమెంట్ అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. దేవాలయం వ్యవసాయ భూమిని బహిరంగ కౌలు వేలంపాట నిర్వహించడానికి తగిన ఆదేశాలు ఇవ్వాలని వారు తెలిపారు.నాంపల్లి తాసిల్దార్ దేవా సింగ్. ఎస్సై కే లింగారెడ్డికి వినతి పత్రం సమర్పించిన వారు సీనియర్ జర్నలిస్టు గాలింక గురుపాదం. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి. సింగిల్ విండో డైరెక్టర్ బెల్లి సత్తయ్య. కామిశెట్టి యాదయ్య. కప్పెర లక్ష్మయ్య. తోటి పరమేష్. గడ్డి కొండయ్య. గుణబోయిన యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెగడపల్లి గ్రామంలో దళితులకు ఆలయ ప్రవేశం నిరాకరణపై ఆందోళన.జూన్ 21న దళిత సంఘాల సందర్శన



**సామాజిక తెలంగాణ పత్రిక 20 మే 26**

పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో ఎల్లమ్మ తల్లి ఆలయంలో దళితులకు ప్రవేశం నిరాకరించిన ఘటనపై దళిత సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. గత ఏడాది కాలంగా దళితులపై అవమానకర సంఘటనలు జరుగుతున్నాయని, దీనిపై ఇప్పటివరకు రాజకీయ నాయకులు, అధికారులు స్పందించలేదని వారు ఆరోపిస్తున్నారు.భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించినప్పటికీ, వాటి అమలులో స్థానిక స్థాయిలో లోపాలు ఉన్నాయని దళిత నాయకులు విమర్శిస్తున్నారు. దేవాలయ ప్రవేశం విషయంలో దళితులకు అవమానం జరుగుతున్నప్పటికీ జిల్లా పరిపాలన తగిన చర్యలు తీసుకోవడం లేదని వారు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో జూన్ 21, 2026న మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో దళిత సంఘాలు పెగడపల్లి గ్రామాన్ని సందర్శించి, రాజ్యాంగ హక్కులపై అవగాహన కార్యక్రమంనిర్వహించాలని నిర్ణయించాయి.ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్రంలోని అన్ని దళిత సంఘాలకు మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది.మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కవ్వంపల్లి రవి ఈ విషయాన్ని తెలిపారు.

## మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**సామాజిక తెలంగాణ/నాంపల్లి:-**

నాంపల్లి మండలం లోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు అందజేయడం జరిగింది. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య . కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏ రెడ్ల రఘుపతి రెడ్డి. నాంపల్లి మండల కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు , నాంపల్లి టౌన్ ఉప సర్పంచ్ పానుగంటి నిర్మల వెంకటయ్య గౌడ్. మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి మాందాపురం మాజీ సర్పంచ్ మలిగిరెడ్డి చంద్ర రెడ్డి సుంకిశాల గ్రామ సర్పంచ్ కలకొండ దుర్గయ్య. తీపి గౌరారం సర్పంచ్ కృష్ణారెడ్డి. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నేతల కొండల యాదవ్ నేరళ్లపల్లి మేకల రమేష్,కేతపల్లి రమేష్. యాదవ్ విరమల్ల సందీప్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సర్పంచులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని చెక్కుల పంపిణీ చేయడం... జరిగింది

## గంజాయి అమ్మేవారిని పట్టుకున్న భువనగిరి పట్టణ పోలీసులు

**-నిందితుల నుండి గంజాయి సెల్ ఫోన్ లు స్వాధీనం**

**-గంజాయి ఇతర మత్తు పదార్థాలు అమ్మితే జీవితాంతం జైలుకె ఇన్స్పెక్టర్ రమేష్**




**భువనగిరి,మే 20సామాజిక తెలంగాణ**

బుధవారం మధ్యాహ్న సమయంలో,విశ్వసనీయ సమాచారం వరకు భువనగిరి పట్టణంలోని,టీచర్స్ కాలనీ అండర్ పాస్ వద్ద ఇద్దరు వ్యక్తులు గంజాయి అమ్ము తున్నారని,సమాచారం రావడం తో భువనగిరి పట్టణ పోలీసులు అక్కడికి వెళ్లి తనిఖీలు నిర్వహించగా ఇద్దరు,వ్యక్తుల వద్ద 200 గ్రాములు గంజాయి దొరికింది.ఇట్టి వ్యక్తులను విచారించగా వారి పేర్లు జస్వంత్ కుమార్,18సం భాగల్పూర్ జిల్లా బీహార్ రాష్ట్రం,మరియు డబ్ల్యు కుమార్,20సం భాగల్పూర్ జిల్లా బీహార్ రాష్ట్రం కు చెందిన,వారిగా గుర్తించిన పోలీసులు,వీరి వద్ద నుండి ప్యాకింగ్ కోసం ఉపయోగించే కవర్లు,మరియు రెండు సెల్ ఫోన్లు,200 గ్రాముల గంజాయి సీజ్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పట్టణం లో ఎవరైనా గంజాయి కాని ఇతర మత్తు పదార్థాలు సేవించిన అమ్మిన వారిపై పీడీ యాక్ట్ లు నమోదు చేస్తామని హెచ్చరించారు. అదే విధంగా అనుమానస్పదం గా ఎవరైనా తిరిగిన వెంటనే దయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు.. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ ఇన్స్పెక్టర్ లక్ష్మి నర్సయ్య ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి



**భువనగిరి రూరల్ మే 20 సామాజిక తెలంగాణ**
రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన, భువనగిరి మండలం రాయగిరి పరిధిలోని దీప్తి హోటల్ సమీపంలో బుధవారం ఉదయం చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై ఎం,అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చందుపట్ల గ్రామానికి చెందిన జమ్ముల లక్ష్మి కాంత్ వయస్సు(24 )సంవత్సరాలు, మరొక వ్యక్తి వనపర్తి ప్రమోద్ (23) రాయగిరి లోనియూనిటీ కళాశాలలో,చదువుతు న్నారు.ఇద్దరూ కలిసి బైక్ పై బుధవారం ఉదయం రాయగిరి,నుంచి భువనగిరికి వెళ్తుండగా మార్గమధ్యంలో దీప్తి హోటల్ సమీపంలో అజాగ్రత్తగా,అతివేగంగా జరుపుకున్న లారీ వెనుక నుంచి ఢీకొట్టడంతో ఇద్దరు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు.మృతుని తండ్రి జమ్ముల పెంటయ్య ఇచ్చిన ఫిర్యాదు,మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

## ఏ ఐ ఓ సి డి పిలుపుమేరకు ఇల్లందులో మెడికల్ షాపుల బంద్ వందశాతం విజయవంతం

**-బందుకు స్వచ్ఛందంగా సహకరించిన అపోలో, మెడిప్లస్ సంస్థలు..**

**-పట్టణంలో భారీ ర్యాలీ. ఆన్లైన్ మందులు రద్దు చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు వినతి పత్రం**





**సామాజిక తెలంగాణ మే 20 ఇల్లందు**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఆన్లైన్ మందులు అమ్మకాలను రద్దు చేయాలని, కార్పొరేట్ సంస్థలకు డిస్కౌంట్ ఇవ్వవద్దని, మచిలీ మందులు అరికట్టాలని ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ పిలుపుమేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మెడికల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు బుధవారం తలపెట్టిన మందుల షాపు బందు ఇల్లందులో విజయవంతంగా ముగిసింది.. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అసోసియేషన్ బాధ్యులు చర్యలు చేపట్టారు. ఈ బందుకు కార్పొరేట్ సంస్థలైన స్థానికంగా ఉన్న రెండు అపోలో మందుల షాపులు, ఒక మెడిప్లస్ మందుల షాపులు స్వచ్ఛందంగా బంద్ చేసి సహకరించారు. అసోసియేషన్ బాధ్యులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఇల్లందు యూనిట్ లోని గుండాల మండలంలో, ఆళ్లపల్లి మండలంలో, ఇల్లందు మండల పరిధిలో అన్ని ప్రాంతాల్లో ఉన్న మెడికల్ షాపులు బందులో పూర్తిగా పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు మెడికల్ షాప్ బాధ్యులంతా కలిసి బ్రహ్మానందం అందజేశారు.. ఇల్లందులో జరిగిన బందుకు స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్పర్సన్ కిరణమిత్ర ,స్థానిక డిఎస్పి వెంకన్న బాబు, స్థానిక సీఐ సురేష్ కుమార్, రెవెన్యూ అధికారులు సహకారం అందించారు.

## ప్రొఫెసర్ కోదండరాంను కలుసుకున్న షాద్ నగర్ తెలంగాణ వెల్ఫేర్ అసోసియేషన్




**షాద్ నగర్ ( సామాజిక తెలంగాణ ప్రతినిధి)మే 20:**
తెలంగాణ వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి వెంకట్ రాంరెడ్డి మాజీ జడ్పీటీసీ ఫరూఖ్ నగర్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ ఆయన సందర్భంగా సన్మానసం జరిగింది తదుపరి ఉద్యమ కాలం గురించి మాట్లాడడం జరిగింది గ్రామీణ స్థాయిలో ఉన్న ఉద్యమకారులను విద్యార్థి నాయకులను ఆర్టీసీ కార్మికులు ప్రతి ఒక్కరిని ఉద్యమంలో పాల్గొన్న వారిని గుర్తించాలని కోరడం జరిగింది. ఉద్యమంలో పాల్గొన్న వారిని గుర్తించడానికి విధివిధానాలు ఆలోచిస్తున్నా మని చెప్పారు కార్యక్రమంలో వారు. పినపాక ప్రభాకర్,, టి జీ శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, కాదే సుధాకర్, కావాలి యాదగిరి, రవి గౌడ్, మేకల వెంకటేష్, సిదం విటలయ్య, దొడ్డి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# మేడే ఉత్సవాలలో భాగంగా మండలంలోని గ్రామాలలో జెండా ఆవిష్కరణ

**-శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం**



**సామాజిక తెలంగాణ/నాంపల్లి:-**
నాంపల్లి మండలంలోని గ్రామాలలోమే డే వారోత్సవాల్లో భాగంగా దేవత్ పల్లి, ముష్టిపల్లి, బండ తిమ్మాపురం, సుంకిశాల గ్రామాల్లో భారత కమ్యూనిస్టు పార్టీ అరుణ పతాకాన్ని శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం ఆవిష్కరించారు. అదేవిదంగా శుంకిశాల గ్రామ శాఖ నందు సిపిఐ పార్టీ కార్యాలయాన్ని పునర్ ప్రారంభించి ఎమ్మెల్సీ మాట్లాడారు. పేదల పక్షాన పోరాడేది ఎర్ర జెండా,100 సంవత్సరాల సందర్భంగా భారతదేశంలో ప్రపంచంలో అనేక మార్పుల కోసం అనేక ఉద్యమాలకు సారద్యం అయినటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ మనం ఖమ్మంలో కవాతు నిర్వహించిన దాదాపు మూడు నాలుగు లక్షల మందితోనే ఖమ్మం నగరబోడ్డున భారత కమ్యూనిస్టు సభ నిర్వహించడం జరిగింది. అనేక పోరాటాలు ముఖ్యంగా మీకు తెలుసు ఒకనాడు 50 సంవత్సరాల నాడు చాలామందికి పేద వాళ్లకు భూములు లేవు కొంతమంది దగ్గరనే భూములు ఉన్నాయి. ఆనాడు దున్నేవాడిదే భూమి కావాలని నిలబెట్టినటువంటి జెండా ఎర్ర జెండా. పోలీస్ పటేల్ పట్వారిలు దొరల ముందు నుంచి వాళ్ల ముందర చెప్పులు వేసుకోలేకపోయే జనాన్ని ఆత్మ గౌరవంతోనే నిలబట్టినటువంటి పార్టీ ఎర్ర జెండా. దళితులని వెనుకబడిన వర్గాల మీద దాడులు చేస్తే ఆనాడు ఎర్రజెండా పార్టీ ఆత్మగౌరవం నిలిపి బంధూకు పట్టించి, దున్నేవాడికే భూమి కావాలని, గీసే వాడికే చెట్టు కావాలని గ్రామాలను అన్యాయాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి పేద వర్గాల హక్కుల కోసం ఎర్రజెండా నాయకత్వాన్ని నల్లగొండ జిల్లా ఎర్ర కొండగా మారిపోయిందని అన్నారు. పోరాటానికి కేంద్రమైనటువంటి పార్టీ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4,500 మంది అమరుల రక్తంతోని ఎర్ర జెండా పార్టీ ఎరుపు అయింది. భూస్వాములకు వ్యతిరేకంగా దొరలకు వ్యతిరేకంగా అన్యాయాలకు వ్యతిరేకంగా నిలబడినటువంటి యోధుల స్తూపాలు మనకు కనబడుతున్నాయి. కొందరు వ్యక్తులు ఎర్రజెండా పని పార్టీ పని అయిపోయిందని ఇక ఎర్రజెండా లేదు అని మనం కాంగ్రెస్ పార్టీకి టిఆర్ఎస్ పార్టీకి పోవాలని అనేకమంది రాజకీయ పార్టీలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. గ్రామాలలో కమ్యూనిస్టు పార్టీ ఉండొద్దని కొంతమంది రాజకీయ మూర్ఖులు పొందుతున్నారు. కష్టజీవుల కోసం నీతి న్యాయం కోసం పేదవాళ్ల కోసం పోరాటం చేసేది ఎర్రజెండా పార్టీ. శాసనసభల్లో పేదవాళ్ల సమస్యల పట్ల మాట్లాడే నాయకులు కరువయ్యారు. మన ప్రాంతంలో మంచి వ్యవసాయ భూములు ఉన్నాయి. ప్రభుత్వం వెంటనే ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాసనమండలి సభ్యులుగా చట్టసభలలో 70 కోట్లు 80 కోట్లు 100 కోట్లు పెట్టి గెలుస్తున్న సందర్భంలో ఒక కమ్యూనిస్టు పార్టీగా ఒక రైతు బిడ్డగా సామాన్య ఒక గ్రామీణ ప్రాంతంకి పల్లెటూరు నుండి నేను కమ్యూనిస్టు పార్టీ శాసనమండలి సభ్యులుగా ఎన్నిక కావడం జరిగింది ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకను ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలపక్షంగా చేనేత కార్మికుల పక్షంగా నిలబడి ఎర్ర జెండా పార్టీ అవనిత్యాన్ని పేదవర్గాల కష్టసుఖాల్లో నిలబడతానని అన్నారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాడు పెట్రోలు డీజిల్ చార్జీలు ఎంత ఉన్నాయంటే 50 రూపాయలు, నిత్యవసర వస్తువులు ధరలు పెరిగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. బిజెపి పార్టీ ధర్మం పేరిట అనేక రకాల ప్రగల్బాల్ పలుకుతూ రాజ్యమేలుతుంది. ఉపాధి హామీ చట్టం పేదవాళ్లందరూ కూడా గిరిజన తండాలు ఆదివాసీలు మనలాంటి ప్రాంతంలో ఉపాధి హామీ పథకాన్ని తీసుకు వచ్చింది కమ్యూనిస్టులు , బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేసి దాని తీరు మార్చి నిధులు తగ్గిస్తాం అదేవిధంగా రైతు వ్యవసాయ చట్టాలు మారుస్తున్నారు, ఇప్పటికే వడ్లు వరిదాన్య కేంద్రాల్లో నిలిచిపోతున్నాయి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల్లో రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు 2500 ఇవ్వడంలో పెన్షన్లు, వరి ధాన్య కేంద్రాలలో వడ్లు కొనడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి, సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, సహాయ కార్యదర్శి నేతాళ్ల రాజు, ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు జనం పాట జగన్, చెల్లం పాండురంగారావు, మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ గిరి రమ, విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ, మండల కార్యవర్గ సభ్యులు ఊరుపాక వెంకటయ్య, కోరే సత్తయ్య, దండిగా వెంకటయ్య, గిరి స్వామి,బుషిపాక యాదయ్య, కాను గుల మహేష్, గ్రామ శాఖ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ మండల వివోఏ ల నిరవదిక సమ్మె

**- మూడో రోజుకు చేరుకున్న సమ్మె స్పందించని అధికారులు.**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,మే 20, ( సామాజిక తెలంగాణ),:**
తమ చిరకాల కోర్కెలను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ జైపూర్ మండలంలోని 31 మంది గ్రామ సంఘ సహాయకులు( వివోఎ) పోరుబాట పట్టారు. భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులకు అనుగుణంగా ఈనెల 18వ తేదీ నుంచి శాంతియుత నిరసన దీక్ష కొనసాగిస్తున్నారు. ఈనెల 18న జైపూర్ సహాయ పథక అధికారి (ఏపిఎం) సి.హెచ్. సంతోష్ కి వినతి పత్రం అందజేసి మూడు రోజుల నుండి ఈ సమ్మె కొనసాగిస్తున్నారు. ఈ నిరవధిక సమ్మె మూడు రోజుల నుండి దీక్ష చేస్తున్నామని ఇంతవరకు ఏ అధికారి స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సంఘ సహాయకులు మాట్లాడుతూ, ప్రస్తుతం తాము అసంఖ్యాకమైన కడగండ్లతో సతమతమవుతున్నామని కన్నీటి పర్యంతమయ్యారు. నెలవారీ తగినంత గౌరవ భృతి అందకపోవడం, విధుల నిర్వహణకు చేతిపలక వంటి కనీస వసతులు సమకూర్చక పోవడం, కొలువునకు పూచీకత్తు లేకపోవడం వంటి ప్రధాన ఆటంకాలతో తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నా మన్నారు. పలుమార్లు సంబంధిత అధికారగణం దృష్టికి మొరపెట్టుకున్నా స్పందన కరు వవడంతో ప్రజాస్వామ్య పంథాలో దీక్షకు పూనుకోక తప్పలేదని స్పష్టీకరించారు. తమ ప్రధాన కోర్కెలుగా గ్రామ సంఘ సహాయకులకు నెలకు రూ.26,000 గౌరవ భృతి వెంటనే చెల్లించాలని, సిబ్బంది విధానాన్ని వర్తింపజేయాలని, శాఖాపరమైన అన్ని అధికారాలతో పాటు కొలువు భద్రత కల్పించాలని, విధుల నిర్వహణకు చేతిపలకలను సమకూర్చాలని, ఒప్పంద పద్ధతి గ్రామ సంఘ సహాయకుల పెండింగ్ కడగండ్లను వెంటనే తీర్చాలని, అలాగే గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపి సముచితమైన పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని భక్తిపూర్వకంగా వేడుకున్నామని అన్నారు. తమ సముచితమైన సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి చేర్చి, న్యాయం జరిగేలా కృషి చేయాలని సహాయ పథక అధికారి సంతోష్ ని కోరామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల వివో ఏలు పాల్గొన్నారు.

# మాచర్ల లక్ష్మయ్యకు ఘన నివాళి

**-పెద్దకర్మలో పాల్గొన్న డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్**

**నకిరేకల్, మే 20 (సామాజిక తెలంగాణ):-**
ఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా కార్యదర్శి వంగూరి ప్రసాద్ బావమరిది, నోముల గ్రామ వాస్తవ్యులు మాచర్ల లక్ష్మయ్య ఇటీవల గుండెపోటుతో మరణించారు. మంగళవారం నకిరేకల్ పట్టణంలోని వీకేర్ గార్డెన్‌లో ఆయన పెద్దకర్మ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పవన్ సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ , బాకీ వెంకటయ్య , గ్యార శ్రీనివాస్ మాదిగ, మాచర్ల శ్రీను, మాచర్ల జానీ,



కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నల్గొండ మెడికల్ షాపుల బంద్ వ్యాపారస్తుల ర్యాలీ

**-రాష్ట్ర కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పిలుపుమేరకు ఆన్లైన్ మెడికల్ సర్వీసెస్ బంధు చేయాలని నిరసన తెలుపుతూ మెడికల్ షాప్ యజమానులూ బుధవారం మెడికల్ షాపులు బంద్ చేసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.**




**నల్గొండ బ్యూరో మే 20 సామాజిక తెలంగాణ**
నల్గొండమెడికల్ షాపుల బంద్.. వ్యాపారస్తుల ర్యాలీ రాష్ట్ర కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పిలుపుమేరకు ఆన్లైన్ మెడికల్ సర్వీసెస్ బంధు చేయాలని నిరసన తెలుపుతూ మెడికల్ షాప్ యజమానులూ బుధవారం మెడికల్ షాపులు బంద్ చేసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 24 గంటల బందును చేపటినట్లు తెలిపారు ఈ సందర్భంగా జిల్లా కెమిస్ట్రీ ట్రక్ లిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు పరమాత్మ మాట్లాడుతూప్రజలకు ఇబ్బంది కలుగకుండా ప్రతి పట్టణంలో రెండు ఎమర్జెన్సీ షాపులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఆన్లైన్ బిజినెస్ వల్ల లక్షలాదిమంది మెడికల్ షాప్ యజమానులు నష్టపోయే పరిస్థితి దాపురించిందని అదిగాక ఆన్లైన్లో నాసిరక మందులు యువతకు మత్తెక్కించే మందులు సరఫరా చేయడం వల్ల యువకులు మానసికంగా శారీరకంగా కృంగిపోయే పరిస్థితులు వస్తున్నాయి అన్నారు. కరోనా సమయంలో మందులను డోర్ డెలివరీ చేయడానికి తీసుకువచ్చిన 871 జీవో ప్రస్తుతం తమ పాలిట శాపంగా మారిందని ఈ జీవోను అడ్డుపెట్టుకొని కార్పొరేట్ కంపెనీలు మందులను ఆన్లైన్లో డోర్ డెలివరీ చేస్తూ మెడికల్ వ్యాపారస్తుల పొట్టగొడుతున్నారని వాపోయారు. వెంటనే 871 జీవో కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, జిల్లా కోశాధికారి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు పి రఘుపతి, పట్టణ కార్యదర్శి వి శ్రీనివాసులు, పట్టణ కోశాధికారి జి వెంకటేశ్వర్లు, సిహెచ్ పవన్ కుమార్, ఆర్ లక్ష్మీనారాయణ, జి శ్రీనివాస్, ధనుంజయ, శివాజీ, హరినాథ్, మత్స్యగిరి, వెంకటరెడ్డి, చంద్రశేఖర్ ఆజాద్, జానయ్య, రఘువరన్ వి, ప్రవీణ్, జ్ఞానేశ్వర్, భువనేశ్వర్, హరికుమార్త తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.**







**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 20, (సామాజిక తెలంగాణ),:**
వరి ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. బుధవారం జైపూర్ మండలం రామారావుపేటలోని రైస్ మిల్లు, కోటపల్లి మండలం సర్వాయిపేట, వేమనపల్లి మండల కేంద్రాల్లోని గోదాములను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ, తరలింపు ప్రక్రియలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, నీడ సౌకర్యాలతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు వంటి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయింపుల ప్రకారం రైస్ మిల్లులకు, గోదాములకు సకాలంలో తరలించాలని ఆదేశించారు. రైస్ మిల్లుల నిర్వాహకులు కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని, అవసరమైతే హమాలీల సంఖ్యను పెంచుకోవాలని సూచించారు. నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో త్వరగా సాధించేందుకు అధికారులతో సమన్వయం చేసుకోవాలని మిల్లర్లకు తెలిపారు. లారీల యజమానులు ధాన్యం తరలింపులో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, గోదాముల్లో నిల్వ చేసిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం భద్రపరిచి తదుపరి ఆదేశాల మేరకు తరలించాలని పేర్కొన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్టీపీపీ లో ఫైర్ మాక్ డ్రిల్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 20, (సామాజిక తెలంగాణ),:**
సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బుధవారం డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్ ఆదేశాల మేరకు ఎస్టీపీ ఫైర్ అండ్ సేఫ్టీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఫైర్ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వై.గంగాధర్ రెడ్డి, చెన్నూరు డివిజన్ ఫైర్ స్టేషన్ ఆఫీసర్ ఎస్.మురళిమోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జీఎం (పిసిఎస్ ఓ ఓ అండ్ ఎం) ఎం.మదన్ మోహన్ వారికి స్వాగతం పలికారు. అనంతరం ప్లాంట్లోని ఎల్ డి ఓ, హెచ్ ఎఫ్ ఓ స్టోరేజ్ ట్యాంకర్ల వద్ద అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలు, క్షతగాత్రులను రక్షించే విధానంపై ఫైర్ అండ్ సేఫ్టీ బృందం మాక్ డ్రిల్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం తీవ్రమైన ఎండలు ఉన్నందున చిన్న పొరపాటు కూడా అగ్ని ప్రమాదానికి దారితీసే అవకాశం ఉందని, సేఫ్టీ బృందం ఎప్పటికప్పుడు కార్మికులకు భద్రత, అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించాలని సూచించారు. నిరంతరం భద్రతా ప్రమాణాలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాన్నైనా నివారించవచ్చని తెలిపారు. జీఎం మదన్ మోహన్ మాట్లాడుతూ ప్లాంట్లో ఫైర్ అండ్ సేఫ్టీ డిపార్ట్మెంట్ పనితీరు అద్భుతంగా ఉందని, అవసరమైన ప్రతి చోటా కార్మికులకు అవగాహన కల్పిస్తూ మాక్ డ్రిల్ ద్వారా ప్రమాద నివారణ చర్యలను వివరిస్తున్నారని అన్నారు. ప్లాంట్లో ప్రతి కార్మికుడు రక్షణ పరికరాలు ధరించి, భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం (పిసిఎస్) కె.సూర్యనారాయణ రాజు, పవర్ మెక్ ప్లాంట్ హెడ్ అఖిల్ కపూర్, డీజీఎంలు సంతోష్ కుమార్, జనగామ శ్రీనివాస్, రాజేష్, ఎస్టీపీపీ సేఫ్టీ ఆఫీసర్ పులి సురేష్, పవర్ మెక్ సేఫ్టీ అధికారి శ్రవణ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## హిమబిందు ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి బియ్యం అందచేత



**శాలిగౌరారం, మే 20, (సామాజిక తెలంగాణ):-**
మండల పరిధిలో ని పెర్కకొండారం గ్రామానికి చెందిన మాచర్ల రోశయ్య ఇటీవలే అకాల మరణం చెందారు.వారిది పేద కుటుంబం కావడంతో బుధవారం హిమబిందు ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీ బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మేడి నాగరాజు, వైస్ చైర్మన్ దేవరకొండ సైదులు, మాచర్ల రాజు శేఖర్, వెంకట్, సందీప్, శ్రీకాంత్ సైదులు, నవీన్, రాజు, రోశయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ & సివిల్ సప్లయ్ శాఖ మంత్రివర్యులు శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిసి



**నల్గొండ బ్యూరో మే 20 .సామాజిక తెలంగాణ.**
ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేసిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం తుంగతుర్తి ఎమ్మెల్యే శ్రీ మందుల సామేలు మిర్యాలగూడ ఎమ్మెల్యే శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ధాన్యం కొనుగోలు త్వరితగతిన పూర్తి చేయిస్తాను అని మంత్రివర్యులు హామీ ఇచ్చారు.

## కదిర్ గృహప్రవేశం కు హాజరైన ప్రముఖులు



**సామాజిక తెలంగాణ ప్రతినిధి మే 20**
సంగారెడ్డి జిల్లా జహీరబాద్ మున్సిపాలిటీలో రాంనగర్ కదిర్ చిన్న వయస్సు నుండి ఎన్నో అష్ట కష్ట లు పడి ఎన్నో ఒడిదుడుకులను ఎదురుకొని అందరితో కలుపుగోలుగా పెద్దలతో మర్యాదగా మంచి పేరు ప్రఖ్యతలు తెచ్చుకున్న కదిర్ తన నూతనంగా ఇల్లు కట్టుకోవటం తో వచ్చిన ప్రతి ఒక్కరు కదిర్ ను శబాష్ అని మేచ్చుకున్నారు వారికీ అయొక్క అల్లా దయతో ఎల్లవేళలా ఇంకా పెద్ద స్థాయిలో బతుకలని వాలా కుటుంబానికి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా చూడాలని దీవించారు అలాగే అన్నదానం కార్యక్రమం లో పాల్గొన్నారు ఈయొక్క గృహప్రవేశం కార్యక్రమం కు ముఖ్య అతితిగా అందోల్ నియోజకవర్గం కుర్మసంగం గౌరవ అధ్యక్షులు నాగభూషణం, యస్ సి బి ఆర్ యస్ డాష్ డైనమిక్ నాయకుడు అల్గోల్ అలిగి బాలరాజ్, నాగ్వర్ కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు ప్రస్తుత సర్పంచ్ కుమారుడు ప్రవీణ్, తెలంగాణ యూత్ జర్నలిస్ట్ పెడరేషన్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శేఖర్ ముదిరాజ్, కదిర్ ప్రాణ స్నేహితులు యం యస్ ట్రేడర్స్ యజమాని జైనొద్దీన్ పటేల్ ఎంపీడీఓ కంప్యూటర్ ఆపరేటర్ జహీర్ తడుతరులు భారీగా పాల్గొన్నారు

## “తెలంగాణ తల్లి” పాట విడుదల



**మందమర్రి, మే 21, (సామాజిక తెలంగాణ):**
తెలంగాణ ఆవిర్భావ ఉద్యమ స్ఫూర్తి, అమరవీరుల త్యాగాలను ప్రతిబింబిస్తూ గాయకుడు రాజేశ్వర్ సకినాల రూపొందించిన “తెలంగాణ తల్లి” పాటను మంగళవారం రాత్రి స్థానిక ఎల్లందు క్లబ్‌లో ఘనంగా ఆవిష్కరించారు. కార్యక్రమానికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ, ప్రముఖ టీవీ ఆర్టిస్ట్ జబర్దస్త్ ఫేమ్ వెంకీ మాంకీ ముఖ్య అతిథులుగా హాజరై పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరవీరులు చేసిన త్యాగాలను నేటి తరానికి గుర్తు చేసేలా ఈ పాట ఉందని, తెలంగాణ సంస్కృతి, భాష, ఉద్యమ చరిత్రను ప్రతిబింబించే ఇలాంటి గీతాలు సమాజంలో చైతన్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అనంతరం గాయకుడు రాజేశ్వర్ సకినాల మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల స్ఫూర్తిని చిరస్థాయిగా నిలిపేందుకు ఈ పాటను రూపొందించినట్లు తెలిపారు. ఉద్యమ సమయంలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు, త్యాగాలు, తెలంగాణ ఆత్మగౌరవ పోరాటాన్ని పాటలో చూపించే ప్రయత్నం చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు, అభిమానులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు ప్రకృతి వైద్య చికిత్స




మక్తల్ మే 20 (సామాజిక తెలంగాణ)

మక్తల్ మున్సిపాలిటీ కేంద్రంలో రేపు ఉదయం 9 గంటలకు ముఖ్య అతిథి గా మక్తల్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు మీడియా మిత్రులు రేపు ఉదయం మీ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి హాజరు కాగలరు మక్తల్ పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలకు ప్రజా ప్రతినిధులకు మాజీ ప్రతినిధులకు తెలియచేయడం ఏమనగా శ్రీశ్రీశ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవాలయం మక్తల్ నందు తేదీ 21 5 2026 నుండి 26 5 2026 వరకు సమయం ఉదయం 8 నుండి 12 సాయంత్రం 5 నుండి 8 వరకు కేవలం 200 రూ రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి ఆకుప్రెజర్ సుకోజ్ కప్పింగ్ వైబ్రేషన్ తెరపిపతో అనేకవ్యాధులకు చికిత్స ఐదు రోజుల క్యాంపు ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగింది కావున మక్తల్ పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలు బీద వారు మహిళలు పురుషులు వృద్ధులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు వాసవి దేవాలయం కమిటీ మక్తల్ వారి ఆధ్వర్యంలో జరుగు ప్రకృతి వైద్య చికిత్స శిబిరంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు

## అయిజ మున్సిపాలిటీలో ఎస్సీ కార్పొరేషన్ దరఖాస్తుల పరిశీలన చేపట్టిన


**-వివిధ బ్యాంక్ అధికారులు**



సామాజిక తెలంగాణ పత్రిక 20

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ చంద్రశేఖర రావు అధ్యక్షతన ఎస్సీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు వెంకటేష్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారి, రాజశేఖర్ యూనియన్ బ్యాంక్, కిరణ్ కుమార్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు అధికారులు పాల్గొని పత్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అయిజ మున్సిపాలిటీలో మొత్తం 17 యూనిట్లకు 63 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇందులో ఈవీ త్రీ వీలర్ 4 యూనిట్లకు 36, ఈవీ టూ వీలర్ 8 యూనిట్లకు 14, సోలార్ పంప్ 1 యూనిట్‌కు 9, పాడిపశువుల పథకానికి 4 యూనిట్లకు 4 దరఖాస్తులు అందాయని తెలిపారు. అర్హులైన లబ్ధిదారుల తుది జాబితాను త్వరలోనే మున్సిపల్ నోటీస్ బోర్డులో ఉంచుతామని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అయిజ మున్సిపాలిటీ అధికారులు, వివిధ బ్యాంకు ఐజ శాఖల అధికారులు లు, ఎస్సీ కార్పొరేషన్ దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## కాదులూరులో రేణుక ఎల్లమ్మకు ఘనంగా బోనాలు



సామాజిక తెలంగాణ

మెదక్ జిల్లా టేక్మల్ మండల్ కాదులూరు గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మకు ఆటపాటలతో శివసత్తుల నృత్యాలు చేసుకుంటూ బోనాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొని అమ్మవారి కి మొక్కులు చెల్లించుకున్నారు ప్రతి ఒక్కరికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నా భక్తులు

## ప్రముఖ సామాజిక సేవకురాలు సావిత్రి పట్నాల కు సంక్షిప్త రామాయణం గ్రంథాన్ని బహూకరణ

హైదరాబాద్, మే20, సామాజిక తెలంగాణ:

పవిత్ర ధర్మ గ్రంథాన్ని పట్నాల స్వగృహమునందే సత్కరించి బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ దార్ల మురళీకృష్ణ, ఇంటీరియర్ డిజైనర్ గా, ఎన్నో ప్రాజెక్టులకు తన కళా నైపుణ్యంతో పూర్తి చేస్తూ, తీరిక వేళల్లో కవితలు రాయడం, చిత్ర కళల పట్ల ఆసక్తి చూపేవాడు. మురళీకృష్ణ అన్న, ప్రముఖ రెప్లికా ఆర్టిస్ట్, బ్రహ్మశ్రీ డా. దార్ల నాగేశ్వరరావు సలహా మేరకు, అయోధ్య రామ మందిరానికి శంకుస్థాపన రోజున, "సంక్షిప్త రామాయణం – శ్రీరామ చరితము – మోక్ష మార్గము" వ్రాయడం ప్రారంభించి, సంవత్సరం పాటు ఫేస్ బుక్ లో పోస్ట్ చేయడం జరిగింది. ఆ 365 రోజుల సంపుటిలను పూర్తి గ్రంథంగా ముద్రించారు గ్రంథకర్త దార్ల మురళీకృష్ణ ముందుగా ఆ గ్రంథం వివరాలు ఆ గ్రంథం యొక్క ముందు 10 పేజీలు, విషయసూచిక 26 పేజీలు, బాలకాండ – 67 పేజీలు, అయోధ్యకాండ 154 పేజీలు, అరణ్యకాండ 96 పేజీలు, కిష్కింధకాండ 86 పేజీలు, సుందరకాండ 109 పేజీలు, యుద్ధకాండ 212 పేజీలు, ఉత్తరకాండ 174 పేజీలు, కలర్ (ఆర్ట్ పేపర్)లో ప్రింట్ అయినవి 28 పేజీలు, ఇతరత్రా పేజీలు కలిపి మొత్తం 972 పేజీలు పాల్గొన్న మహిళా కళాకారులు ఏడు మంది, గ్రంథంలో ప్రింట్ అయిన పేయింటింగ్స్ 24, కలిగిన ఈ గ్రంథాన్ని మార్చి 15న సరూర్ నగర్ లో గల డా. దార్ల నాగేశ్వరరావు స్వగృహంలో ప్రముఖ కళాకారిణి, విజయ ఆయంచ ఈ గ్రంథాన్ని ఆవిష్కరించారు. బుక్ టైటిల్ పేజీపై రూపొందించిన కళాకారిణి సంగీత సంగిశెట్టి, మరియు మహిళా కళాకారులు కాసుల పద్మావతి, రంగ సాయీశ్వరి, సుధారస్తోగి, ఉమ తిరుమల శెట్టి, హేమమాలిని తదితరులు సమక్షంలో ఆవిష్కరించారు. విచ్చేసిన మహిళా కళాకారులకు చిరు సత్కారం తో ఈ గ్రంథమును, దార్ల బుక్ ఆఫ్





రికార్డ్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ నేపథ్యంలో, బంధుమిత్రులకు, ప్రముఖులకు "సంక్షిప్త రామాయణం" పుస్తకాలను అందజేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్మెట్ మండలం మునగనూరు గ్రామం ఆదర్శ్ నగర్ కాలనీ కి చెందిన ప్రముఖ సమాజ సేవకురాలు పట్నాల సావిత్రి సోషల్ యాక్టివిటీస్ లో ఉన్నతమైన స్థానాన్ని సంపాదించుకొని సమాజంలో ఎంతోమంది నిరుపేదలకు అండగా ఉంటూ వారి జీవితాలలో గొప్ప చైతన్యాన్ని కలిగిస్తూ మార్గదర్శకంగా నిలుస్తున్నారు వారి సేవను గుర్తించి పట్నాల సావిత్రి ఆశయాలు ఆకాంక్షలు సంకల్పాలు నెరవేరే దిశలో ఇంకా ఎన్నో పేరు ప్రేక్షకులు సంపాదించాలని ఉద్దేశంతో ఆమెకి సంక్షిప్త రామాయణం గ్రంథాన్ని బహూకరించడం జరిగింది. ఈ మహోత్సవ కార్యక్రమానికి కాలనీవాసులు అందరూ పాల్గొనడం జరిగింది. ఆది కవి వాల్మీకి మహర్షి, ప్రప్రథమంగా సంస్కృతంలో రచించిన సంపూర్ణ రామాయణం ను ఆధారంగా చేసుకుని ఎంతోమంది రామ భక్త కవులు తమతమ ప్రాంతీయ భాషల్లో తమదైన శైలిలో రచించిన రామాయణమును ప్రజలకు అందించారు. ఈ నేపథ్యంలో, దార్ల మురళీకృష్ణ రూపొందించిన ఈ సంక్షిప్త రామాయణం – శ్రీరామ చరితము – మోక్ష మార్గము గ్రంథం కు నాకు బహుమానంగా ఇవ్వడం నా అదృష్టంగా భావిస్తున్నాను ఈ పవిత్రమైన గ్రంథానికి సమాజంలో మంచి గుర్తింపురాగలదని ఆశిస్తున్నాను అని పట్నాల సావిత్రి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంక్షిప్త రామాయణం బహూకరణ కర్తలు డా. దార్ల నాగేశ్వరరావు, దార్ల మురళీకృష్ణ లతో పాటు ఆత్మీయ అతిథులు కైలాస శ్రీధర్ (లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్) ముఖ్య అతిథులుగా గుత్త వెంకటరెడ్డి (సీనియర్ కాంగ్రెస్ నాయకులు) మహిళా సోదరీమణులు సౌజన్య భారతి, ఎన్ సునీతరెడ్డి, లత, డి కృష్ణా రెడ్డి, పుష్ప దంపతులు, కె లక్ష్మీ తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఇంత అద్భుతంగా విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలు ప్రతిభా పురస్కారాలను సద్వినియోగం చేసుకోవాలి

**-నల్గొండ రీజనల్ మేనేజర్ కే.జాని రెడ్డి**

**-యాదాద్రి డిపో మేనేజర్ మురళి**

యాదాద్రి మే 20 సామాజిక తెలంగాణ

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల,పిల్లలకు అందించే ప్రతిభా పురస్కారాలను సద్వినియోగం చేసుకోవాలని నల్గొండ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కే.జాని రెడ్డి అన్నారు.బుధవారం యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో లో పదవ తరగతి,ఇంటర్మీడి యట్ లో,ప్రత్యేక ప్రతిభ కనబరిచిన పిల్లలకు ఆయన ప్రోత్సాహకాలు అందజేశారు. పదవ తరగతిలో500 మార్కులకు పైగా సాధించిన ఉద్యోగుల,కార్మికుల పిల్లలకు మరియు ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం లో 400 మరియు,900 మార్కులకు పైగా మార్కులు సాధించిన పిల్లలకు శాలువా మరియు మెమెంటోలతో సత్కరిం చారు.ఈ కార్య క్రమంలో యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ మురళీ కృష్ణ




గ్యారేజీ ఇన్-చార్జ్ హనుమా నాయక్, కార్య క్రమాన్ని నిర్వహించిన టీజీఎస్ ఆర్టీసీయాదగిరిగుట్ట డిపో ఉద్యోగుల, సంక్షేమ సంఘం సభ్యులు మరియు డిపో ఉద్యోగులు అత్యధిక మార్కులు, సాధించిన పిల్లలు పాల్గొన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం లో 1000/990 మార్కులు సాధించిన ఎం.వర్ష 1000/985 మార్కులు సాధించిన, బి.భాను తేజ ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 470/464 మార్కులు సాధించిన జి.శశాంక్ రెడ్డి, 470/461 మార్కులు సాధించిన,డొంకేన నందిని మరియు పదవ తరగతిలో 600/582 మార్కులు సాధించిన ఆర్.సాహితి, 600/570,మార్కులు సాధించిన యంపల్ల రితిక లను మరియు అత్యధిక మార్కులు సాధించిన ఉద్యోగుల పిల్లలను అతిథులు సన్మానించి అభినందించారు.

## ఆన్లైన్ ఫార్మసీలు ప్రభుత్వం రద్దు చేయాలి

**-మెడికల్ షాపుల యజమానులు ఆందోళన**

**24 గంటల బందు**

**-ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు**

**డిస్కౌంట్లు తొలగించాలి**

మొయినాబాద్-సామజిక తెలంగాణ. మే 21

దేశవ్యాప్తంగా ఆన్లైన్లో ఫార్మసీలు భారీ డిస్కౌంట్ ప్రభుత్వము వెంటనే తొలగించాలని లేనిచో ప్రభుత్వానికి వ్యతిరేకంగా బందులు నిర్వహిస్తామని మెడికల్ షాపుల యజమానులు పేర్కొంటూ బందు నిర్వహించారు. బుధవారము దేశవ్యాప్తంగా కెమిస్ట్రీల 24 గంటల బందు పై ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్రీస్ అండ్ డ్రగ్స్ తమ నిర్ణయం పై రెండు కి తగ్గబోమని స్పష్టం చేస్తూ దేశబంధులో భాగంగా మొయినాబాద్ మండలంలోని అన్ని మెడికల్ షాపులు బందుకు సహకరించారు. ఈ సందర్భంగా లక్షల మందుల



దుకాణాలు మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రధానంగా ఆన్లైన్ ఫార్మసీలు భారీగా డిస్కౌంట్లు ఫార్మసీలకు సంబంధించిన ప్రభుత్వ నోటీసులకు వ్యతిరేకంగా ఆందోళన చేపడుతున్నట్లు యజమానులు తెలిపారు. ఏ ఐ ఓ సి డి నాయకత్వం ప్రకారం నియంత్రణ లేకుండా ఆన్లైన్ ద్వారా మందుల విక్రయం జరగడం వల్ల ప్రజల ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. నకిలీ ప్రీ స్క్రీన్ ఆప్షన్లో మరియు యాంటిబయాటిక్స్ దుర్వినియోగం పెరిగే అవకాశం ఉంది అని ఆందోళనలో ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గ్రామీణ చిన్న పట్టణాలలోని స్థానిక మెడికల్ షాపుల జీవనాధారంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆరోపించారు. ఇది ఇలా ఉండగా ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఆస్పత్రుల ఫార్మసీలు అత్యవసర మెడికల్ స్టోర్లు మాత్రం ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉంటాయని సమాచారం. అత్యవసర సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలుపుతున్నారని అన్నారు. కానీ మెడికల్ షాపులకు ప్రభుత్వం ద్వారా అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఇందుకోసమే జాతీయస్థాయిలో దేశవ్యాప్తంగా 24 గంటల మెడికల్ షాపుల బందును అన్ని గ్రామాలలోనూ విజయవంతం చేయడం జరిగిందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాప్ యజమానులు సిబ్బంది పాల్గొన్నారు .

# విశ్వశిఖరాలను జయించిన మంచిర్యాల చిన్నారి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 20, (సామాజిక తెలంగాణ),:

మంచిర్యాల కీర్తిని ఖండాంతరాలకు చాటిన చిన్నారి పర్వతారోహకుడు జతోత్ విహాన్ రామ్‌ను నారాయణ విద్యాసంస్థలు ఘనంగా సత్కరించాయి. స్థానిక నారాయణ ఉన్నత పాఠశాల విద్యార్థి అయిన 9 ఏళ్ల విహాన్ రామ్ 2026 మే నెలలో ఆస్ట్రేలియాలోని సర్వోన్నత శిఖరం కోసియస్కోను 2,228 మీటర్ల ఎత్తుకు చేరుకొని విజయకేతనం ఎగురవేశాడు. దీనికంటే ముందు 2024 అక్టోబర్ 7న హిమాచల్ ప్రదేశ్‌లోని పతాల్సు శిఖరాన్ని 4,250 మీటర్ల ఎత్తుకు, 2025 జనవరి 15న ఆఫ్రికా ఖండంలోని అత్యంత ఎత్తైన కిలిమంజారో పర్వతంపై గల గిల్మాన్స్ శిఖరాగ్రాన్ని 5,685 మీటర్ల ఎత్తుకు చేరుకొని అసమాన ప్రతిభను చాటాడు. లేత వయసులోనే 'మత్తుపదార్థ రహిత సమాజం' అనే మహోన్నత సందేశాన్ని విశ్వవ్యాప్తం చేస్తూ, ఆరోగ్య భారత సవాలు స్ఫూర్తితో హిమాలయాల నుంచి కిలిమంజారో వరకు విజయ దుందుభి మోగించిన విహాన్ రామ్ భారత రికార్డుల పుస్తకం, అంతర్జాతీయ రికార్డుల పుస్తకం



కీర్తి కిరీటంలో కలికితురాయిగా నిలిచాడు. ఈ చిన్నారి సాధించిన అపూర్వ విజయాలకు గుర్తింపుగా నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి, డిజిఎం వెంకటరమణారెడ్డి, ఏజీఎం చైతన్య రావు కలసి ఘనంగా శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్రవంతి మాట్లాడుతూ 'మత్తుపదార్థాలు వద్దు' అనే నినాదాన్ని పర్వత శిఖరాలపై ప్రతిధ్వనించేలా చేసిన విహాన్ రామ్ నేటి బాలలకు స్ఫూర్తిప్రదాత అని, అతని పట్టుదల, తెగువ ప్రతి ఒక్కరికీ ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయినిలతో పాటు ఈ-చాంప్స్( ఆర్ డడి )పరిశోధన విభాగం స్వాతి లక్ష్మీ,ఈ చాంప్స్ కో ఆర్డినేటర్ శ్వేత , జోనల్ అనాలసిస్ట్ రాజేందర్ కుమ్మరి, ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ సంధ్యరాణి , ఏఓ కిషన్ పాల్గొన్నారు .

# చరిత్ర ఆనవాళ్లకు ప్రసిద్ధి మెదక్ పర్యాటక ప్రాంతాలు

**-మెదక్ జిల్లా సుసంపన్నమైన చరిత్ర, సాంస్కృతిక, వారసత్వాన్ని కలిగి ఉంది**
**- భావితరాలకు అందించేలా జిల్లాలో ఉన్న -అన్ని పర్యాటక ప్రాంతాలను -డాక్యుమెంటరీ తయారీ**
**- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక,, పర్యాటక -వారోత్సవాల సందర్భంగా హెరిటేజ్ -వాక్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, - అదనపు కలెక్టర్,**





పాపన్నపేట, (మెదక్)సామాజిక తెలంగాణ మే 20

చరిత్ర ఆడవాళ్లు మెదక్ పర్యాటక ప్రాంతాలని భావితరాలకు మెదక్ చరితాత్మక పర్యాటక ప్రాంతాల విశిష్టతను చాటిచెప్పేలా ప్రత్యేక డాక్యుమెంటరీ మరియు హెరిటేజ్ పుస్తకాన్ని రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ వెల్లడించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యాటక వారోత్సవాల సందర్భంగా హెరిటేజ్ వాక్ లో జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్, అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ ,మెదక్ ఆర్డీవో రమాదేవి, మత్స్యశాఖ అధికారి మల్లేశం యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, డిపిఓ యాదయ్య, ఇరిగేషన్ ఈ .ఈ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, యువత, క్రీడాకారులు, మున్సిపల్ సిబ్బంది తో కలిసి కలెక్టర్ హెరిటేజ్ వాక్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా వెస్లీ పాఠశాలను, మెదక్ చర్చిని, గుల్సన్ క్లబ్ అనంతరం మెదక్ పోర్ట్ సందర్శించి హెరిటేజ్ వాక్ నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చరిత్రకు ఆనవాళ్లు మెదక్ పర్యాటక ప్రాంతాలని . భావితరాలకు మెదక్ చారిత్రాత్మక పర్యాటక ప్రాంతాల ఉనికి అందించేలా డాక్యుమెంటరీ తయారీ చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. మెదక్ జిల్లా సుసంపన్నమైన చారిత్రక మరియు సాంస్కృతిక వారసత్వాన్ని కలిగి ఉందన్నారు. మెదక్ జిల్లా పర్యాటక ప్రాంతాల. ఉనికి భావితరాలకు అందించేలా జిల్లాలో ఉన్న అన్ని పర్యాటక ప్రాంతాలనుడాక్యుమెంటరీ తయారీ చేస్తున్నట్లు వివరించారు. మెదక్ చర్చ్, ,గోల్ బంగ్లా. బారాకమాన్, మెదక్ పోర్ట్ ఆ ప్రాంతాల సందర్శించి చరిత్రను తెలుసుకోవడం జరిగిందన్నారు. మెదక్ పోర్ట్ అనేది చారిత్రాత్మక పర్యాటక ప్రాంతంగా పర్యాటకులను ఆకర్షిస్తుందన్నారు మెదక్ పట్టణానికి అత్యంత దగ్గరగా ఉంటుందని పర్యాటకులు తాకిడి ఎక్కువగా ఉంటుందన్నారు హెరిటేజ్ వాక్ లో భాగంగా జిల్లా అధికారులు ఈ ప్రాంతాన్ని సందర్శించడం జరిగిందన్నారు. మెదక్ పోర్ట్ ప్రాంతంలో మరమ్మత్తులకు అవకాశం ఉన్నందున ఈనెల 22 రోజున హెరిటేజ్ ప్రాంతాలను హైలెట్ చేయడంలో భాగంగా మరమ్మత్తులు నిర్వహించి శానిటేషన్ డ్రైవ్, లైటింగ్ ఏర్పాటుచేసి యువతను పర్యాటకులను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దు తున్నామన్నారు. జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యత భావితరాలకు అందించే విధంగా దృష్టి సారిస్తున్నట్లు వివరించారు అన్ని హెరిటేజ్ ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ జిల్లా పంచాయతీ శాఖ సమన్వయంతో ఒక ప్రణాళిక ప్రకారం జిల్లాలో ఉన్న ఆ ప్రాంతాలలు చరిత్ర పుటల్లోకి ఎక్కిన పర్యాటక ప్రాంతాలైన , బురుజులు, చారిత్రాత్మక దేవాలయాలు, డాక్యుమెంటరీ తయారు చేసి హెరిటేజ్ పుస్తక రూపంలో భద్రపరుస్తున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు . పర్యాటక ప్రాంతాలలో పర్యాటకులకు రిహాబిటేషన్ సౌకర్యం కల్పించడానికి సిఎస్ఆర్ ఫండ్స్ స్టేట్ లెవెల్ నిధులను దరఖాస్తు చేయిస్తామన్నారు. భావితరాలకు మెదక్ చరిత్ర పుటల ఉనికి తెలియ జే యాలన్నది దీని యొక్క ముఖ్య ఉద్దేశం గా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు, యువత, క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు సదుపాయాలపై సమీక్ష





శ్రీశైలం, మే 20 సామాజిక తెలంగాణ

శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి దేవస్థానంలో భక్తుల సౌకర్యాల కల్పనపై కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ దర్శనం, మంచినీటి సదుపాయం, అన్నప్రసాదం, శౌచాలయాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులపై 90 శాతం సానుకూల స్పందన రావాలి. విధులలో ఎట్టి పరిస్థితుల్లోనూ అలసత్వం ఉండకూడదు" అని స్పష్టం చేశారు. వేసవికాలం దృష్ట్యా ప్రధాన కూడళ్లలో ఉచిత చలివేంద్రాలు ఏర్పాటు చేసి, భక్తులకు మంచినీరు, మజ్జిగ అందిస్తున్నామని తెలిపారు. ఆలయ ప్రాంగణంలో మట్టికుండలు, క్యూలైన్లలో నిరంతర నీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అన్నప్రసాద భవనంలో శుచీశుభ్రత, తాజా కూరగాయల వినియోగం, రుచికరమైన వంటకాలు, ఆత్మీయ వడ్డనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి హాలులో వడ్డన సజావుగా జరిగేలా పర్యవేక్షణ ఉండాలని అన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా ఉండి, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని, దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాలను ఆలయ ప్రసార వ్యవస్థ ద్వారా భక్తులకు తెలియజేయాలని ఆయన ఆదేశించారు .

# పోలీస్ నాకాబందీలో గంజాయి పట్టివేత



మహబూబాబాద్, మే 20 సామాజిక తెలంగాణ

జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రత్యేక పోలీస్ నాకాబందీలో నెల్లికుదుర్ పోలీసులు గంజాయి అక్రమ రవాణా కేసులో విజయం సాధించారు. మంగళవారం రాత్రి ఎం.కే.ఆర్ గార్డెన్స్ సమీపంలో తనిఖీల సమయంలో అనుమానాస్పదంగా వెళ్తున్న కారులో 2.395 కిలోల ఎండు గంజాయి బయటపడింది. పోలీసులు కారు (ు+-09-ు-4658)తో పాటు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని మార్కెట్ విలువ రూ. 1,19,750గా అంచనా వేశారు. నిందితులు ఏదుల రాజ్ కుమార్ గౌడ్, మాలేగోని అంజనేయులు, రామ్ గోని రాజేష్లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న మరో ఇద్దరిని త్వరలోనే అరెస్ట్ చేస్తామని పోలీసులు తెలిపారు. ఈ కేసును ఛేదించిన కేసముద్రం సిఐ వై. సత్యనారాయణ, నెల్లికుదుర్ ఎస్ఐ సీహెచ్. రమేష్ బాబు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్, డిఎస్పీ ఎన్. తిరుపతి రావు ప్రత్యేకంగా అభినందించారు .

# మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్ కలిసిన పోలీస్ కృష్ణ




సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి

మెదక్ జిల్లా జెయింట్ కలెక్టర్ నాగేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి తమ తీపి గుర్తులు గుర్తుచేస్తూ రాజకీయ ఎంట్రీ గురించి తెలియజేశారు పేదలకు తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని పోలీస్ కృష్ణ అంటే పేదలకు అండగా ఉంటాడని అన్నా అంటే వెంటనే స్పందిస్తాడని పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోలీస్ కృష్ణ తెలిపారు,

# ఔలియా రహ్మాతుల్లాహి అలైహి వరుస ఉత్సవాలు

**- మైనార్టీ కాంగ్రెస్ చైర్మన్ షేక్ మజార్**



సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి

మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో బుధవారం రోజు హజ్రత్ సయ్యద్ బుర్హానుద్దీన్ ఔలియా రహ్మాతుల్లాహి అలైహి ఉర్సు ఉత్సవాలు నిర్వహించినట్లు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ షేక్ మజహర్ పేర్కొన్నారు భగవంతుని దృష్టిలో మానవులు అందరూ సమానులని చాటి చెప్పిన , హజ్రత్ సయ్యద్ బుర్హానుద్దీన్ ఔలియా రహ్మాతుల్లాహి అలైహి దర్గా ఉరుస్ ఉత్సవాలులో జామే మజీద్ నుంచి పురవీధుల నుంచి గంధం ఊరేగింపు ప్రతి సంవత్సరం ఆనవాయితీగా సంప్రదాయంగా జరుగుతాయన్నారు టేక్మాల్ కేంద్రంలోని జామే మజీద్ నుంచి గంధం చాదర్ ను ప్రత్యేక ప్రార్థనలతో ఊరేగింపుగా తీసుకువచ్చి దర్గాలో సమర్పిస్తారు దర్గాను రంగురంగుల విద్యుత దీపాలతో అందంగా అలంకరిస్తారు ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో అందరూ ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని అందరూ పాల్గొందాల్సిందిగా మెదక్ జిల్లా మైనార్టీ కాంగ్రెస్ చైర్మన్ షేక్ మజహర్ తెలిపారు . .

# పెట్రోల్ డీజిల్ ధరల పెంపుపై కాంగ్రెస్ పార్టీ నిరసన



(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక)మే-20

పెరిగిన పెట్రోల్ మరియు డీజిల్ ధరలకు నిరసనగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మరియు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి. అనంతరం భారీ ర్యాలీగా ఎడ్ల బండిలో ఇందిరా చౌక్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు కొనసాగింది. అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు,శాసనసభ్యులు చొప్పదండి మేడిపల్లి సత్యం,కరీంనగర్ అర్బన్ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య,అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేకర్, మున్నూరు కాపు చైర్మన్ బొమ్మ శ్రీరామ్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కళలకు నెలవు మెదక్ జిల్లా

**- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

పాపన్నపేట (మెదక్) సామాజిక తెలంగాణ మే 20



మెదక్ జిల్లా కళలకు నెలవని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు .ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ మీటింగ్ హాల్లో యువజన కేంద్రాల శాఖ ఆధ్వర్యంలో బుధవారం జానపద, సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. మెదక్ జిల్లా కళలకు నెలవన్నారు. వివిధ సంస్కృతి సాంప్రదాయాలకు పెట్టింది మారుపేరు అని అన్నారు. భవిష్యత్ లో కళలకు మరింత గుర్తింపు తేవాలన్నారు. విద్యార్థుల జానపద డ్యాన్స్ అలరించాయి. జానపద డ్యాన్స్ లో ప్రతిభ చూపించిన విద్యార్థుల ప్రశంస పత్రము అందించారు . ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ,క్రీడల అధికారి రమేష్, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, తాసిల్దార్లు పాల్గొన్నారు .

## బెస్ట్ అవైలెబుల్ స్కీం కింద ప్రముఖ ప్రైవేట్ పాఠశాలల్లో దళిత విద్యార్థులకు సీట్లు కేటాయించాలి

**- కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున**



నల్లగొండ, మే 20

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కీం (బెస్ట్ అవైలబుల్ స్కిమ్) క్రింద దళిత విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వమే పూర్తి వ్యయభారం భరించి నల్లగొండ జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాబోధన నిర్వహిస్తున్నదని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పేర్కొన్నారు. ఈరోజు నల్లగొండ జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ గారికి కులవేక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది ఈ పథకం ద్వారా పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం లభిస్తున్నప్పటికీ ప్రస్తుతం కొన్ని పరిమిత ప్రైవేట్ పాఠశాలలకే దీూూ స్కీం పరిమితం కావడం వల్ల అనేక మంది దళిత విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సెయింట్ ఆల్ఫోన్సస్, లిటిల్ ఫ్లవర్ వంటి ప్రముఖ పాఠశాలల్లో దీూూ స్కీం కింద సీట్లు కేటాయించేవారని గుర్తుచేశారు. ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం అన్ని రకాల అనుమతులు, సౌకర్యాలు కల్పిస్తున్న నేపథ్యంలో పేద దళిత, గిరిజన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకొని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలను ఒప్పించి దీూూ స్కీం కింద ఎక్కువ సంఖ్యలో సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నల్లగొండ పట్టణంలోని క్రింది ప్రముఖ విద్యాసంస్థల్లో దీూూ స్కీం అమలు చేయాలని కోరారు:

1. ఎస్పిఆర్ స్కూల్
2. ఎంవిఆర్ స్కూల్
3. ఏకలవ్య స్కూల్
4. సెయింట్ ఆల్ఫోన్సస్ స్కూల్
5. లిటిల్ ఫ్లవర్ స్కూల్
6. నారాయణ స్కూల్
7. శ్రీ చైతన్య స్కూల్
8. గౌతమ్ మోడల్ స్కూల్
9. వేదాంత స్కూల్
10. గీతం మోడల్ స్కూల్
11. మూర్తి స్కూల్
12. స్రవంతి స్కూల్
13. విపస్య స్కూల్
14. ఓక్ ట్రీ స్కూల్

దళిత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని సంబంధిత పాఠశాల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి దీూూ స్కీం కింద తగిన సంఖ్యలో సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరుష రాములు, జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహ, బొల్లు రవీందర్ ,జిల్లా నాయకులు మాతంగి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాప్ యజమానుల నిరసన ర్యాలీ ప్లకార్డులతో ప్రదర్శన




నల్లగొండ,మే 20 సామాజిక తెలంగాణ

ఆన్లైన్ ఫార్మసీల వల్ల నకిలీ ప్రిస్క్రిప్షన్లతో మందుల పంపిణీ జరుగుతోందని, భారీ డిస్కౌంట్లతో స్థానిక వ్యాపారులు నష్టపోతున్నారని కెమిస్టులు ఆందోళన వ్యక్తం చేశారు. వీటికి వ్యతిరేకంగా బుధవారం నల్గొండలో మెడికల్ బంద్ పాటించి, భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. నిరసన నేపథ్యంలో పట్టణంలో మెడికల్ షాపులన్నీ పూర్తిగా మూతపడ్డాయి. నిబంధనల ఉల్లంఘనలను అరికట్టాలని, స్థానిక వ్యాపారులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు .

## దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్



మహబూబాబాద్, మే 20 సామాజిక తెలంగాణ

ఆన్‌లైన్ ఫార్మాసీల అక్రమ విక్రయాలు, చైన్ ఫార్మాసీలు ఇస్తున్న అధిక డిస్కౌంట్లను నిరసిస్తూ అఖిల భారత ఔషధ వ్యాపారుల సంఘం పిలుపు మేరకు దేశవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్ జరిగాయి. జిల్లా కేంద్రంలో మెడికల్ షాప్ యజమానులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు సంపత్ రావు మాట్లాడుతూ, "ఆన్‌లైన్ విక్రయాలు, కార్పొరేట్ డిస్కౌంట్ల వల్ల రిటైల్, హోల్‌సేల్ కెమిస్టులు తీవ్ర నష్టపోతున్నారు. దశాబ్దాలుగా సేవలందిస్తున్న మెడికల్ షాపుల మనుగడ ప్రశ్నార్థకమైంది. జీ.ఓ. 220 రద్దు చేసి, జీ.ఓ. 817 సవరించి ఆన్‌లైన్ ఫార్మసీలను నియంత్రించాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సోమా పురుషోత్తం, కోశాధికారి రాజు, రవి, రంగారెడ్డి, రామకృష్ణ, మురళి, మధు, సతీష్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు టోపీలు పంపిణీ



నందికొట్కూరు, మే 20సామాజిక తెలంగాణ

నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామంలో ఆల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఎమ్మెల్యే గిత్త జయసూర్య టోపీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "జర్నలిస్టులు ఎండ, వాన లెక్కచేయకుండా సమాచారాన్ని సేకరించడానికి కష్టపడుతున్నారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అవసరం. జర్నలిస్టుల కోసం టోపీలు పంపిణీ చేయడం హర్షణీయమైన విషయం" అని అన్నారు. జిల్లా అధ్యక్షుడు బి. ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, "ప్రతి వేసవిలో జర్నలిస్టుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని టోపీలు పంపిణీ చేయడం మా వంతు సహాయం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రామాంజనేయులు, జయరాజు, గోపి, నాగరాజు, ఇమ్మాన్ రాజు, జమ్ములయ్య, రహంతుల్లా, పగడం నాగరాజు, శేషన్న, పరమేష్, ఉసెనాలం, హరి తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



నందికొట్కూరు, మే 2 సామాజిక తెలంగాణ

ఉమ్మడి కర్నూల్ జిల్లా అధ్యక్షుడు శేఖర్ చౌదరి ఆదేశాల మేరకు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. శాంతి థియేటర్ వద్ద అభిమానుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. "జై ఎన్టీఆర్" నినాదాలతో పట్టణం మార్మోగింది. ఈ వేడుకలను నందికొట్కూరు ఎన్టీఆర్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కాజా, అబ్దుల్లా, మన్సూర్, లడ్డు, భాష, ఫైజుల్లా, సుభాన్, ఇలియాస్, మధు, హుస్సేన్ బాషా, అశోక్ రాజు తదితరులు పాల్గొన్నారు ..

## గౌరవ్ టూరిస్ట్ రైలు - ప్రత్యేక యాత్రలు



మహబూబాబాద్, మే 20 సామాజిక తెలంగాణ

భక్తులకు ఆధ్యాత్మిక యాత్రను మరింత సౌకర్యవంతంగా అందించేందుకు ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌టీసీ) భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలును హైదరాబాద్ నుంచి మూడు ప్రత్యేక ప్యాకేజీలతో ప్రారంభిస్తోంది. మే 24న మొదలయ్యే యాత్ర తిరువన్నమలై, రామేశ్వరం, కన్యాకుమారి, తంజావూరు, చిదంబరం వరకు కొనసాగి మే 31న ముగుస్తుంది. సాధారణ టికెట్ ధర రూ. 14,500, 3-ఏసీ రూ. 21,700, 2-ఏసీ రూ. 27,900గా నిర్ణయించారు. జూన్ 16న ప్రారంభమయ్యే సప్త జ్యోతిర్లింగ దర్శన యాత్రలో మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, ద్వారక, సోమనాథ్, భీమాశంకర్, త్రయంబకేశ్వర్, గృశ్నేశ్వర్ ఆలయాలను దర్శించే అవకాశం కల్పిస్తారు. ఈ యాత్ర జూన్ 26న ముగుస్తుంది. టికెట్ ధరలు సాధారణ రూ. 17,600, 3-ఏసీ రూ. 26,700, 2-ఏసీ రూ. 34,600. జూలై 4న ప్రారంభమయ్యే బైద్యనాథ్ ధామ్--అయోధ్య--కాశీ పుణ్యక్షేత్ర యాత్ర జూలై 13 వరకు కొనసాగుతుంది. ఈ యాత్రలో పూరి, కొనార్క్, బైద్యనాథ్ ధామ్, వారణాసి, అయోధ్య, ప్రయాగరాజ్ దర్శనాలు ఉంటాయి. టికెట్ ధరలు సాధారణ రూ. 16,400, 3-ఏసీ రూ. 25,500, 2-ఏసీ రూ. 33,100. యాత్రికులకు హోటల్ బస, శాఖాహార భోజనం, స్థానిక రవాణా, ట్రావెల్ ఇన్సూరెన్స్, టూర్ మేనేజర్ సహాయం వంటి సదుపాయాలు ప్యాకేజీలో భాగంగా అందిస్తారని ఐఆర్‌టీసీ మేనేజర్ పీ.వి. వెంకటేష్ తెలిపారు.

## రైతులు అధైర్య పడొద్దు

**- మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా**



ఆమనగల్లు, మే 20 సామాజిక తెలంగాణ

రైతులు ఎవరూ అధైర్య పడొద్దని పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా ముదిరాజ్ అన్నారు. తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆమె సహకార సంఘ అధ్యక్షుడు గట్ల కేశవరెడ్డితో కలిసి పరిశీలించారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రానికి అధికంగా మక్కలు వస్తుండడం, గోదాం చిన్నగా ఉండడంతో పెద్దది నిర్మించాలని రైతులు కోరారు. రైతులకు ఇబ్బందులు రాకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలనలన్నారు. మార్కెట్ యార్డ్ నుండి కాంటాలు, పడాలు అందించాలని సహకార సంఘం అధ్యక్షుడు వినిపించగా చైర్ పర్సన్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అంజయ్య గుప్తా, సి. వెంకట్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది విజేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో చెస్ పోటీలు



ఆమనగల్లు, మే 20 సామాజిక తెలంగాణ

ఆమనగల్లు అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో ఈనెల 31న పట్టణ కేంద్రంలో చెస్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆసంఘం అధ్యక్షుడు లండం చిన్న జంగయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఆమనగల్లులో అంబేద్కర్ యువజన సంఘం స్థాపించినప్పటి నుంచి అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన మాజీ అధ్యక్షులకు సన్మాన కార్యక్రమం మరియు అన్నదానం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, మున్సిపల్ ఛైర్మన్ పత్యానాయక్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా హాజరవుతారని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ మండలంలో అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేస్తూ అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని అధ్యక్షుడు లండం చిన్న జంగయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో రమేష్, రంజిత్, అప్సర్, రమేష్, యాదయ్య, సురేష్, శేఖర్, మహేష్ తదితరులు ఉన్నారుద .

# సామాన్యుడిపై ధరల పిడుగు

**-భారీగా పెరిగిన గ్యాస్, పెట్రోల్, నిత్యావసరాలు**
**- భారంగా వంటిల్లు.. పేదవాడికి దూరమవుతున్న మాంసం**
**- వంట నూనెలు, కూరగాయలూ కూడా..**
**- పేద, మధ్యతరగతి ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావం**

ఆమనగల్లు, మే 20 సామాజిక తెలంగాణ
నిత్యావసరాధరలు విపరీతంగా పెరిగిపోవడంతో సామాన్యుడి బతుకు భారమవుతోంది. ప్రపంచ దేశాలలో యుద్ధ ప్రభావం వల్ల గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరతతోపాటు నిత్యావసరాల ధరలు కూడా పెరగడంతో పేద, మధ్య తరగతి వారి జీవన శైలిపై తీవ్ర ప్రభావం పడుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి కుటుంబం నివసించాలంటే నిత్యావసరాలపై కనీసం నెలకు రూ.1,5000 నుంచి రూ.20,000 వరకు వెచ్?ంచాల్సి వస్తోంది. విద్యుత్, పాలు, పేపర్ బిల్లు కలిపి అదనంగా మరో రూ.3,000 అవుతుంది. ధరలపై ప్రభుత్వం నియంత్రణ లేకపోవడంతో వ్యాపారులు కొన్ని వస్తువులకు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. హోల్ సేల్, రిటైల్ తేడా లేకుండా ప్రతీ వస్తువుపైనా అధిక ధరలు వసూలు చేస్తుండటంతో పేద, మధ్యతరగతి ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు . వంట నూనెల మంటవంట నూనె ధరలు గత నెలలతో పోలిస్తే 20% నుంచి 30% పెరిగిపోయాయి. మరోవైపు పెట్రోల్, డీజిల్ ధరలు(రూ.3పెంపుతో) తాజాగా 90 పైసల పెంపుతో చుక్కలు చూపుతున్నాయి. ఇక సామాన్యులు మాంసం కొనుగోలు చేయాలన్నా చికెన్ కేజీ రూ.300 పలుకుతోంది. ఆదివారం కుటుంబ సభ్యులంతా కలిసిపూట భోజనం చేయాలన్న మాంసం కోసం రూ.1,000 ఖర్చు చేయాల్సి వస్తుంది. చికెన్, మటన్ ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. పెరుగుతున్న ధరలో పేద, మధ్యతరగతి కుటుంబాలు గడవడం కష్టంగా ప్రస్తుతం మారింది. ఏది కొనాలన్నా ఒకటికి రెండుసార్లు ఆలోచించుకుంటున్నారు. ఇక కూరగాయలు ఏది కొనాలన్నా కిలోకు రూ.50 నుంచి రూ.100 ఇవ్వాల్సిందే. ఎండుమిర్చి రూ.250, కంది, మినప్ప గుండు పప్పు ధాన్యాలను కిలో రూ.150 నుంచి రూ.200 చొప్పున మార్కెట్లో విక్రయిస్తున్నారు. పట్టణాలు, గ్రామాల్లో తేడా లేకుండా పలు దుకాణాల్లో ఒకేవస్తువు ధరల్లో చాలా వ్యత్యాసం కనిపిస్తోంది .

## గ్రామీణ యువత క్రీడాస్ఫూర్తి పెంపొందించుకోవాలి



వెల్దండ, మే 20 సామాజిక తెలంగాణ
వెల్దండ మండల రాచూరు గ్రామంలో నిర్వహించిన ఆర్పీఎల్ క్రికెట్ టోర్నమెంట్లో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “క్రీడలు వినోదానికి మాత్రమే కాదు, యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, స్నేహభావం పెంపొందించే సాధనం. గెలుపు--ఓటములు సహజం, కానీ క్రీడాస్ఫూర్తి అత్యంత ముఖ్యమైనది. గ్రామీణ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో ఇలాంటి టోర్నమెంట్‌లు మంచి అవకాశాలు. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆశిస్తున్నాను” అని సూచించారు .టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పుట్టా రామిరెడ్డి, నాగులు నాయక్, గోవర్ధన్, అనిల్ కుమార్, సింగం విజయ్ గౌడ్, సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ గణేష్, మాజీ సర్పంచ్ పవన్ కుమార్, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, తాజుదిన్, రాజు, రమేష్, నగేష్, నరేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు .

## మంచినీటి ట్యాంక్ క్లీనింగ్ చేసిన ఉపసర్పంచ్



ఆమనగల్లు, మే 20 సామాజిక తెలంగాణ
ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలోని చప్టా తండాలో ఉన్న మంచినీటి ట్యాంకును బుధవారం ఉదయం ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్ పరిశీలించారు. గ్రామ ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో సిబ్బందితో కలిసి ట్యాంక్ ను శుభ్రపరిచే పనులు చేపట్టారు. నీటి నిల్వ ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలని, ట్యాంక్ నిర్వహణను క్రమం తప్పకుండా చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామస్థులు ఈ చర్యను అభినందించారు .

## విత్తనాల కొనుగోలులో రైతులు జాగ్రత్తలు పాటించాలి



ఆమనగల్లు, మే 20 సామాజిక తెలంగాణ
రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్ గౌడ్ సూచించారు. ఆమనగల్లు మండలంలో బుధవారం ఏవో విత్తన దుకాణాలను తనిఖీ చేసి పత్తి, కంది, వరి విత్తనాల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు గుర్తింపు పొందిన అధికారిక డీలర్ల వద్దే విత్తనాలు కొనాలని తెలిపారు. కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా రసీదు (బిల్లు) తీసుకోవాలన్నారు. విత్తన ప్యాకెట్లను, బిల్లులను పంట కాలం ముగిసే వరకు భద్రపరుచుకోవాలన్నారు .

## మానవత్వం చాటుకున్న హోంగార్డు




నందికొట్కూరు, మే 20 సామాజిక తెలంగాణ
మిడుతూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు శ్రీనివాసులు మానవత్వాన్ని చాటుకున్నారు.నందికొట్కూరు శివారులో జేసీబీ సేల్స్‌మాన్ సతీష్ తన బ్యాగ్‌ను పోగొట్టుకోగా, అందులో రూ.50 వేల నగదు, ఫైల్స్, కార్డులు, ట్యాబ్ ఉన్నాయి. ఆ బ్యాగ్‌ను హోంగార్డు శ్రీనివాసులు గుర్తించి, సీఐ టి. సుబ్రహ్మణ్యంకు అందజేశారు. ఆధార్ కార్డు ఆధారంగా సతీష్‌ను పిలిపించి, బ్యాగ్‌ను తిరిగి అందజేశారు.ఈ సందర్భంలో సీఐ సుబ్రహ్మణ్యం హోంగార్డు శ్రీనివాసులను అభినందించారు .

## ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం




వెల్దండ, మే 20 సామాజిక తెలంగాణ
వెల్దండ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య కన్యాకుమారి రూ.1,01,116 విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకరించాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, గుద్దేటి ప్రభాకర్, దామోదర్ రెడ్డి, శ్రీదేవి, సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, వార్డు సభ్యులు జంగిలి సునీత, ఆనంద్, శేఖర్, పిల్లి దేవేందర్, యువ నాయకులు జంగిలి ప్రవీణ్, బిట్టి సైదులు, టైలర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికీ ఆర్థిక సాయం అందజేత



ఆమనగల్లు, మే 20 సామాజిక తెలంగాణ
ఆమనగల్లు మండలం చింతలపల్లి గ్రామానికీ చెందిన కొప్పు యాదమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు మృతురాలి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ సహకారంతో 3వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమార్, వార్డ్ సభ్యులు నరసింహ, కొప్పు పెద్ద బాలయ్య, కొప్పు సాయిలు, బలరాం, ఆనందం, కృష్ణయ్య, రాములు జంగయ్య, బాలకిష్టయ్య, చేట్టయ్య, రమేష్, సంతోష్, కుమార్, శ్రీకాంత్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు .

## ఎలిగేడు మండల కేంద్రంలో మూసి ఉన్న మెడికల్ స్టోర్

**-ఎలిగేడులో మెడికల్ షాపుల బంద్**



ఎలిగేడు, మే 20:సామాజిక తెలంగాణ
అఖిల భారత కెమిస్టులు, డ్రగిస్టుల పిలుపు మేరకు దేశవ్యాప్త మెడికల్ షాపుల బంద్‌లో భాగంగా ఎలిగేడు మండల కేంద్రంతో పాటు ధూళికట్ట, సుల్తానాపూర్, ముప్పిరి తోట గ్రామాల్లో మెడికల్ షాపులు బుధవారం మూతపడ్డాయి. ఈ సందర్భంగా మెడికల్ షాప్ యజమానులు మాట్లాడుతూ, “ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయం ప్రజారోగ్యానికి ప్రమాదకరం. ఇటువంటి అక్రమాలను అరికట్టి, మా న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి” అని విజ్ఞప్తి చేశారు .

## రోహిన్ రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు



హైదరాబాద్/సామాజిక తెలంగాణ న్యూస్ మే 20
అంబర్ పేట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సి.రోహిన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి.

## సున్నిపెంటలో సీసీ రోడ్ల ప్రారంభం




శ్రీశైలం, మే 20 సామాజిక తెలంగాణ
సున్నిపెంటలో రూ.10 కోట్ల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డిలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “గ్రామ ప్రజల సౌకర్యార్థం మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి, సున్నిపెంటలో అన్ని మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం” అని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు .

## ఆనందోత్సాహాలతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఎలిగేడు, మే 20 సామాజిక తెలంగాణ
ఎలిగేడు మండలంలోని ధూళికట్ట గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుకున్న 2003--2004 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు బుధవారం వెలమ ఫంక్షన్ హాల్లో సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు అనాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. చదువు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఆనందోత్సాహాల మధ్య సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు.కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, అనాటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

# దేవరకొండలో ప్రశాంతంగా ముగిసిన మెడికల్ షాపుల బంద్




దేవరకొండ మే 20. సామాజిక తెలంగాణ

నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో మెడికల్ షాపుల బంద్ ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది. 'ది ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్' జాతీయ సంస్థ పిలుపులో భాగంగా... 'ది తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్' మరియు స్థానిక 'దేవరకొండ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్' ఆధ్వర్యంలో ఈ బంద్‌ను నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపుల యజమానులు స్వచ్ఛందంగా షాపులను మూసివేసి నిరసన తెలిపారు. అయితే, అత్యవసర సమయాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామని, ప్రజలు కూడా తమ నిరసనకు సహకరించాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. అత్యవసరం పరిస్థితులలో మెడిసిన్ ( మందులు) అమ్మేందుకు గార్లపాటి జగతయ్య మెడికల్ హాల్ అందుబాటులో ఉంచినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గార్లపాటి జగతమ్య, అధ్యక్షులు" గుంటోజు చంద్రశేఖర్ కార్యదర్శి - బాల గణేష్, కోషదికారి: పొట్ట బత్తుల శేఖర్,తదితరుల కార్యసద్యులు,తదితర కెమిస్ట్ సోదరులు రియాజ్, శ్రవణ్, రియాండ్, నాగరాజు, మారం మల్లయ్య , కృష్ణ ( అపోలో ),( మెడిప్లస్ ) ప్రశాంత్, బాబా, తదితరులు ఉన్నారు.

# కొత్త విద్యుత్ స్తంభాలు



మర్రిగూడ, మే 20 సామాజిక తెలంగాణ



లెంకలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ అయితగోని పద్మ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ, "గ్రామ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేతరి శంకర్, వార్డు సభ్యుడు గుండెపూరి శ్రీను, లైన్‌మాన్ సూదిని వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# దళితుల హక్కులను కాలరాయడమే వైసీపీ లక్ష్యం



నందికొట్కూరు, మే 20 సామాజిక తెలంగాణ

నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ, "వైసీపీ పాలనలో దళితులపై విచ్చలవిడిగా దాడులు జరిగాయి. దళితుల హక్కులను కాలరాయడమే వారి లక్ష్యం" అని ఆరోపించారు. అల్లూరు గ్రామంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాజీ ఎమ్మెల్సీ అనంతబాబు చేతిలో హత్యకు గురైన దళిత యువకుడు సుబ్రహ్మణ్యంను స్మరించారు. "కాకినాడలో సుబ్రహ్మణ్యాన్ని చంపి డోర్ డెలివరీ చేసిన సంఘటన బాధాకరం. కరోనా సమయంలో మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను చిత్రహింసలకు గురిచేశారు. గత ప్రభుత్వ హయాంలో 200 మందికి పైగా దళితులు హత్యకు గురయ్యారు. ఎస్సీ, ఎస్టీ నిధులను స్వప్రయోజనాలకు వాడుకున్నారు" అని ఆయన పేర్కొన్నారు. నందికొట్కూరు పట్టణంలో పది రోజుల్లో డివైడర్లు, లైట్లు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు దేవసహాయం, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసులు, టీడీపీ మండల కన్వీనర్ మహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం





## - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, మే 20 సామాజిక తెలంగాణ

కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్నవారికి తగిన సమయంలో తగు ప్రాధాన్యతతో సముచిత స్థానంను అధిష్టానం కల్పిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తెలంగాణ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ చైర్మన్ గా నియమితులైన సూధిని రాంరెడ్డి కు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం మాడుగుల మండల పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫ్యూచర్ సిటీ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని వెనుకబడిన పాలమూరు జిల్లా సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని చెప్పారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణంతో ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని, రియల్ ఎస్టేట్ రంగానికి బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈ ప్రాంతంలో సాగు భూములను కొనుగోలు చేయవద్దని ఇతర భూములు కొనుగోలు చేసి వాటిలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి హయంలో జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ఏటా ప్రభుత్వం 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన వివరించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతుందని చెప్పారు. నల్లమల ముద్దుబిడ్డ ఈ ప్రాంత వాసి రేవంత్ రెడ్డి హయంలో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. అభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధులతో పాటు పార్టీ శ్రేణులు పోటీ పడాలని ఆయన సూచించారు. పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ చైర్మన్ గా రాంరెడ్డిని నియమించి ప్రభుత్వం ఆయనకు సముచిత స్థానం ఇచ్చి గౌరవించిందని ఆయన పదవికి వన్నె తెచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తారని ఆయన పేర్కొన్నారు. నూతన చైర్మన్ రామ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పదవికి వన్నె తెస్తానని, సర్పంచ్ లు సమస్యలు సృష్టించుకుని ట్రిబ్యునల్ ను ఆశ్రయించవద్దని సూచించారు. కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, విద్యా కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేష్, పంచాయతీ ట్రిబ్యునల్ సభ్యుడు కృష్ణ కుమార్ గౌడ్, ఏఎంసీ చైర్ పర్సన్ గీత, మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, నాయకులు సూదిని పద్మా రెడ్డి, మనోహర్ రెడ్డి, బాలాజీ సింగ్, కొత్త కురుమ శివకుమార్, టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, ఆనంద్ కుమార్, యాట నరసింహ, యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, గుర్రం కేశవులు, డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, కేశవరెడ్డి, రమణారెడ్డి, నిట్ట నారాయణ, తెల్గమల్ల జగన్, కృష్ణ నాయక్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వస్పుల శ్రీకాంత్, ఫరీద్, రఘు రాములు, ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చందోజి, కాలే మల్లయ్య, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మానయ్య, పిఎసిఎస్ చైర్మన్ లు, సర్పంచులు, ఉప సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వార్డు సభ్యులు, సింగిల్ విండో డైరెక్టర్లు, డిసిసి, బ్లాక్, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

# మహిళల సంరక్షణ మా బాధ్యత



నంద్యాల, మే 20 సామాజిక తెలంగాణ

పాణ్యం ఆర్జీయం ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం మహిళల రక్షణపై ప్రత్యేక అవగాహన సదస్సు జరిగింది. జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ, "లక్ష్యాన్ని ముందే నిర్దేశించుకొని కష్టపడి సాధించిన విజయమే విలువైనది. మహిళలు ఒంటరిగా జనసంచారం లేని ప్రాంతాలకు వెళ్లకూడదు. శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకొని, ఆపదలో 112 నంబర్‌కు కాల్ చేస్తే తక్షణ సహాయం అందుతుంది" అని సూచించారు. అడిషనల్ ఎస్పీ ఎం. జావళి ఆల్ఫోన్స్, ఐపీఎస్ మాట్లాడుతూ, "ఆర్థిక స్వావలంబనే నిజమైన మహిళా సాధికారత. ఉన్నత ఆశయాలతో చదివి తమ కాళ్లపై తాము నిలబడాలి" అని పిలుపునిచ్చారు. మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాములు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. పాణ్యం



ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది ఎదురైనా స్థానిక పోలీస్ స్టేషన్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, పోలీసులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు

# వైశ్య డైరెక్టర్లకు ఘన సన్మానం

కరీంనగర్, మే 20 సామాజిక తెలంగాణ

అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీలో వర్తక--వాణిజ్య వర్గం నుండి డైరెక్టర్లుగా నియామకం పొందిన శివానాథుని వెంకటేశం, పల్ల శివకుమార్లను వైశ్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అధ్యక్షులు చిదుర సురేష్ మాట్లాడుతూ, "నియామకం పొందిన డైరెక్టర్లు మరింత సేవలు అందించాలని ఆశిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు" అని తెలిపారు. డైరెక్టర్లు మాట్లాడుతూ, "ఈ నియామకం మరింత బాధ్యతను పెంచింది. సేవలందించడానికి కృషి చేస్తాం" అని వైశ్య సేవా కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెద్ది విద్యాసాగర్, కోశాధికారి ముస్త్యాల రమేష్, ఎల్లగిరి రవి, ఎలగందుల మునిందర్, పల్లెర్ల శ్రీనివాస్, రామిడి శ్రీధర్, నలుమాచు చంద్రశేఖర్, కొమురవెల్లి వెంకటేశం, కైలాస నవీన్, కొండ రాంబాబు, పోకల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran< printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com